ఆదివారం

ప్రజాశక్తి

ఫిబ్రవరి 8, 2004

శ్రీ కాళహస్తి



మీట నొక్కితే చాలు...

ఓటేసే యంత్రాలు

హ్యాపీ బర్త్‌డే

(8-2-2004నుండి 14-2-2004వరకు)

దుర్గా లోకేష్
1సం॥, 8-2-2003
దేవి-నాగరాజు
సింగరాయకొండ-ప్రకాశం

అకీలా
9సం॥, 8-2-1995
స్వర్ణలత-ప్రవీణ్‌కుమార్
నర్సపూర్-మెదక్

అరుణ్‌కుమార్
6సం॥, 10-2-1998
లక్ష్మీదేవి-రమేష్‌బాబు
తలుపుల-అనంతపురం

స్నేహిత
ఫిబ్రవరి-2
బేబి-రాము
పినపాక-ఖమ్మం

భావన
1సం॥, 8-2-2002
రమ-శేషగిరి
విశాఖ

జి. సిద్ధు
1సం॥, 11-2- 2003
స్వరూప-ప్రకాష్
గురిజాల-ఆదిలాబాద్

సందీప్ కుమార్
3సం॥, 13-2-2002
పద్మజా-హనుమంతరావు
జారంగిపేట్-ఆదోని

ప్రసన్నకుమార్
10సం॥,13-2-1994
నిర్మలారాణి-బుజ్జిబాబు
జగ్గయ్యపేట-కృష్ణా

ఎస్.స్వాతి
4సం॥, 13-2-2000
వెంకటమ్మ-మానయ్య
వికారాబాద్-రంగారెడ్డి

టి. కిరణ్‌తేజ
ఫిబ్రవరి-13
జానకి-కుమారస్వామి
కొత్తూరు-శ్రీకాకుళం

కె. సంజన
2సం॥ 14-2- 2002
స్వప్న-సుధీర్‌రెడ్డి
నకిరేకల్-నల్లగొండ

సురేంద్రపాల్
రత్నజ్యోతి-మాద్యుకుమార్
తుళ్లూరు-గుంటూరు

ఎన్.నాగేంద్ర
కృష్ణవేణి-సురేందర్
తుకారంగేట్-సికింద్రాబాద్

జి. వరుణ్
మేఘమాల-రాంచందర్(చందు)
వినాయకనగర్-హైదరాబాద్

కె. ఆసిస్‌జైస్వాల్
అనురాధ-రాజేష్‌జైస్వాల్
వినాయకరావునగర్-హైదరాబాద్

నాగేంద్రబాబు
7సం॥, ఫిబ్రవరి-1997
లక్ష్మీదేవి-శ్రీనివాస్
వికారాబాద్-రంగారెడ్డి

కె. శ్రీకాంత్‌వర్మ
2సం॥,ఫిబ్రవరి- 2002
సువర్ణ-గంగాధర్
విద్యానగర్-కరీంనగర్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం

లీడర్స్ మెయిల్



అభినందనలు

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం గురించి ప్రచురించిన కవర్ స్టోరీ విజ్ఞానదాయకంగా వుంది. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొంటున్న దూరదర్శన్ కార్యక్రమాలు బాగుంటున్నాయి. వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజలను చైతన్యపరిచే దిశగా కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తున్న దూరదర్శన్‌కు అభినందనలు. తెలుగు భాషా వికాసం, ప్రాచీన కళలు, సంస్కృతి, సంప్రదాయాల సమాహారంగా దూరదర్శన్ తన ప్రత్యేకతను నిలుపుకొంటూ డిజిటల్ ప్రసారాలతో అలరారటం ముదావహం. మిగతా ఛానళ్ళలో సినిమా విశేషాలు తప్ప మరొకటి ఉండటం లేదు. వినోదం కంటే విజ్ఞానం ముఖ్యం. ఈ తరం ప్రేక్షకులకు దూరదర్శిని మార్గదర్శి.

– మంకు శ్రీను, కొప్పర్రు, ప.గో.జిల్లా.

'గుండె ఆరోగ్యమే మన ఆరోగ్యం' కథనం బాగుంది

25 జనవరి 2004 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో ఆరోగ్యం పేజీలో 'గుండె ఆరోగ్యమే మన ఆరోగ్యం' కథనం చాలా బాగుంది. సాధారణంగా వచ్చే హృదయ సంబంధమైన వ్యాధులు, వానికి కారణాలు, రుమాటిక్ గుండె జబ్బు అంటే ఏమిటి? గుండె పోటుకు కారణాలు, బైపాస్ సర్జరీ అంటే హృదయ సంబంధ వ్యాధులకు అత్యాధునిక వైద్య, శస్త్ర చికిత్స సదుపాయాల గురించి విశదంగా వివరించారు. ఎలాంటి ఆహార నియమాలు పాటిస్తే గుండె జబ్బులు దరికిరావో, డాక్టర్ పర్యవేక్షణలో ఏ విధమైన వ్యాయామాలు చేస్తే హృదయ వ్యాధులు దరికిరావో తెలుసుకోగలిగాము. ప్రతివారం ఆరోగ్యానికి సంబంధించి ఇంకా ఎన్నో విషయాలను అందించాలని కోరుకుంటున్నాం.

– కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, వరంగల్ జిల్లా

బాలనేస్తాల గురించి

25 జనవరి 2004 ప్రజాశక్తి ఆదివారం సంచికలోని జీవనశైలి బాగుంది. బాలల కథ 'మూర్ఖపు ప్రశ్నలు' బాగుంది. బాలనేస్తాలులోని అన్ని శీర్షికలూ బాగుంటున్నాయి. ఆరోగ్యంలో ప్రచురించిన ఆర్టికల్ చదవింపజేసేదిగా వుంది. రుచిలో వంటకాలు బాగున్నాయి.

– పి.ఎస్.ఎస్.కిరణ్, హైదరాబాద్.

పత్రికలే తెలుగును కాపాడుతున్నాయి



తెలుగు మృత భాష కాకూడదు వరుచూరు గోపాలకృష్ణ గారి ఇంటర్వ్యూ చదివాం. 60 సంవత్సరాల నుండి మన భాషకు డిక్షనరీ పెరగకుండా టెక్నికల్ భాషను ఇముడ్చుకోకుండా అనుబంధ పదాలతో కాలం గడుపుతున్నారు. వృద్ధతరం వారి పట్టు పోతుందని ఇలా ప్రవర్తించారా అని చూడాలి. పత్రికా ప్రపంచమే ఇంతవరకు తెలుగు భాషను కాపాడుతోంది. పనికిరాని పదాలతో పెద్దపెద్ద వాక్యాలతో 10వ తరగతి హైస్కూల్ విద్యార్థులకు వ్యాసాలు పెడుతూ చేసే ద్రోహం అంతాఇంతా కాదు. హైదాబాద్ దూరదర్శన్‌పై ఇచ్చిన కవర్ స్టోరీ అసమగ్రంగా వుంది. దూరదర్శన్‌లోని లోపాల గురించి వ్యాసంలో ఎక్కడా ఎత్తిచూపలేదు.

– నందివాడ నాని, కృష్ణలంక, విజయవాడ.

ఆసక్తికరం



ఈ వారం టూరిస్ట్‌గైడ్‌లో శ్రీశైలం, మహానంది, యాగంటి మొదలైన పుణ్యక్షేత్రాలకు సంబంధించిన విలువైన సమాచారాన్ని అందించారు. కర్నూలు జిల్లా అపురూపమైన శైవక్షేత్రాలకు ఉనికి పట్టుకావటం జిల్లాకే గర్వకారణమైన విషయం.

– షేక్ ఆలీవలి, గొల్ల జనార్ధన్, మొగల్తూరు, ప.గో.జిల్లా.

ఇంటర్వ్యూ బాగుంది

25 జనవరి ఆదివారం అనుబంధంలో కళాసాహితి శీర్షికన ప్రచురించిన తెలుగుభాష మృతభాష కాకూడదు. తెలుగు భాషకు నూతన ఒరవడిన తీసుకు వచ్చి తెలుగుకు మరింత ప్రాధాన్య చేకూర్చిన ఘనత ప్రతి ఒక్క తెలుగువాడికి చెందుతుంది. అధికార భాషా సంఘం అధ్యక్షుడు పరుచూరి గోపాలకృష్ణగారితో ప్రజాశక్తి జరిపిన ఇంటర్వ్యూ వివరంగా వుంది.

– మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

కథ ఆలోచింప చేసింది



ఒకానొక రాత్రి కథ ఆలోచింప చేసే విధంగా ఉంది. బాలనేస్తాలు శీర్షికన ప్రచురితమవుతున్న క్విజ్, మేజిక్! మేజిక్!! చాలా చక్కగా వుంటున్నాయి. రియల్‌స్టోరీ బాగుంది.

– కె.రాజన్‌బాబు, పత్తిపాక, వరంగల్ జిల్లా

మనలో మాట

ఒక చిట్టి కథ...

చిట్టివయస్సు ఏడేళ్ళు!

గాంధీ స్కూల్లో చదువుకుంటున్నాడు!

వాడి స్కూలు ఆటోకి చాలా దగ్గిర! అంచేత ఆటోలు రావు! నడక్కి కొంచెం దూరం! అంచేత వాడు ప్రతిరోజూ స్కూలుకి నడిచే వెడతాడు! ఆ దారి వాడికి బాగా తెలుసు!

వాళ్ళమ్మ వాడి భుజానికి పుస్తకాల సంచి తొడిగి - లంచ్ బాక్సు వాడి చేతికిచ్చి స్కూలుకి పంపుతుంది!

ఆ రోజు కూడా అదే విధంగా వాడిని స్కూలుకి పంపింది!

దార్లో-

వాడికి ఒక మురికి మనిషి కనిపించేడు. వాడు చిట్టి వెనక నడుస్తున్నాడు!

వాడికి గడ్డం మాసి వుంది. వాడు తొడుక్కున్న 'బట్టలు కూడా దుమ్ము కొట్టుకుని బాగా మాసి వున్నాయి. అవి చాలా వరకు చిరిగిపోయి వున్నాయి!

అమ్మ హెచ్చరికల్లో-

దొంగ వెధవలు సరిగ్గా ఇల్లాగే వుంటారు! అందువల్ల తనని వెంబడిస్తున్న మురికి మనిషిని ఒక దొంగగా చిట్టి గుర్తించేడు!

బహుశా-

వాడు తనని వెంబడిస్తూ అవకాశం దొరగ్గానే - తనని కొట్టి తన పుస్తకాల సంచీ ఎత్తుకుపోతాడేమోనని చిట్టి భయపడ్డాడు!

అందువల్ల -

ఆ మురికి మనిషి చేతికి దొరక్కూడదనే ఉద్దేశంతో - చిట్టి తన నడక వేగం పెంచేడు!

దొంగ కూడా-

నడక వేగం పెంచి చిట్టిని వెంబడిస్తున్నాడు!

చిట్టికి భయం మరింత ఎక్కువయ్యింది!

పరుగెత్తడం ప్రారంభించేడు!

పరుగెత్తుతూనే దొంగా... దొంగా... అని అరుస్తున్నాడు!

అరుస్తూనే పరుగెత్తుతున్నాడు!

మురికి మనిషి చిట్టి అరుపుల్ని పట్టించుకోలేదు. అంచేత చిట్టి వెనక తాను కూడా పరుగెడుతున్నాడు!

రోడ్డు మీద వెళ్ళే జనం-

ఈ దృశ్యం చూచి తట్టుకోలేకపోయేరు!

చిట్టిని వెంబడిస్తున్న ఆ మురికి మనిషిని నాలుగు ఉతుకుదామనే సదుద్దేశంతో జనం కూడా అటువేపు పరుగెడుతున్నారు!

ఈలోగా-

మురికి మనిషి చిట్టి చేతిలోంచి లంచ్‌బాక్స్ లాక్కున్నాడు!

అందులో వున్న 'చిరుతిండి' ఆబగా నోట్లో కుక్కేసుకుంటున్నాడు!

జనం వచ్చేరు!

మురికి మనిషి మీద దూకేందుకు సిద్ధపడ్డారు.

చిట్టి తన చిట్టి చేతుల్తో వారిని వారించేడు!

"కొట్టొద్దు! అతనికి అన్నం పెట్టండి!" అన్నాడు.

ఈ చిట్టి భావితరం నాయకుడైతే?

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం... . . . 4

ఓరా! . . . 5

కవర్ స్టోరీ . . . 6

బాలల కథ . . . 11

బాలనేస్తాలు . . . 12

జీవనశైలి . . . 15

ఇంతిసంగతులు . . . 16

కచేరి . . . 17

ఆరోగ్యం . . . 18

పుస్తక పరిచయం . . . 20

న్యాయసలహాలు . . . 24

ఇంకా...

సాలెగో(గూ)డు

కథ ... 9

చేతబడి - చేదు నిజం

రియల్‌స్టోరీ... 14



దక్షిణకాశి శ్రీకాళహస్తీశ్వరాలయం

టూరిస్ట్ . . . 21

భరతనాట్య 'పద్మభూషణం' అలర్మేల్‌వల్లి

టూరిస్ట్ గైడ్ . . . 22, 23

ఇక అంతా మంచినీళ్ళప్రాయమే!

ఇంటర్‌వ్యూకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఇ-మెయిల్ పంపాలంటే ఇంగ్లీష్!
కంప్యూటర్ నేర్చుకోవాలంటే ఇంగ్లీష్!
కాంపిటెటివ్ ఎక్జామ్స్ వ్రాయాలంటే ఇంగ్లీష్!
విదేశాలకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఎక్కడ చూసినా ఇంగ్లీష్.. ఇంగ్లీష్.. ఇంగ్లీష్..

"నేనూ ఎన్నో విధాల ప్రయత్నించి చూసాను. కాని నేను మాత్రం ఇంగ్లీషులో సరిగ్గా మాట్లాడలేకపోతున్నాను. ఏదైనా తప్పుగా మాట్లాడేస్తానేమో అని భయంగా వున్నది".

ఇదేనా మీ ప్రాబ్లమ్...? NO PROBLEM !

మీచేత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడించటానికి సులభమైన ఫార్ములా కనిపెట్టాం. అవును, **'స్పీచ్ జనరేటింగు ఫార్ములా' SGF™** పద్ధతిలో మేము తయారుచేసిన స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్ పాఠాలను రోజూ అరగంట చదివి ప్రాక్టీసు చేస్తే చాలు.

వ్యాకరణ దోషం లేకుండా వాక్యాలను రూపొందించి వ్రాయటం నేర్చుకొని ఇంగ్లీషులో తడబడకుండా సరళంగా మాట్లాడటానికి మీవల్ల అవుతుంది. ఇప్పటికే **15** లక్షల మంది ఈ శిక్షణ ద్వారా ఫలితం పొందారు.

ఇంకా ఏంటి ఆలోచిస్తున్నారు?

వెంటనే క్రింద వున్న కూపను పూర్తిచేసి పంపండి. కోర్సు పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్ట్‌మేన్ వద్ద **రూ. 395/-** చెల్లించి పాఠాలను తీసుకోండి.

ప్రతిరోజూ అరగంట పాఠాలు చదివి ప్రాక్టీసు చెయ్యండి, ఇంగ్లీషులో గడగడమని మాట్లాడండి.

ఇదిగో కూపన్

Yes, నేను అరగంట సమయం కేటాయించి ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆశిస్తున్నాను. నాకు కోర్సు పాఠాలను V.P.P. ద్వారా వెంటనే పంపండి. పోస్టుమేన్ వద్ద **రూ. 395/-** చెల్లించి తీసుకుంటాను.

పేరు: ....

చిరునామా: ....

....

.... PIN..........

పాఠాలతో పాటు 416 పేజీల ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ఉచితంగా పొందండి.

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T.Nagar, Chennai - 600 017.

PSKT

వివేకానంద ఇన్‌స్టిట్యూట్
స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్
ఇక ఇంగ్లీష్ మంచినీళ్ళప్రాయమే!

06/TEL/03/NAGA

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: **HYDERABAD: (•S.R.NAGAR ☎23714330. •MEHDIPATNAM ☎ 55585223. •DILSUKHNAGAR ☎24044352. •KUKATPALLY ☎ 55341431. •VANASTHALI PURAM ☎24122464) •RAJAHMUNDRY ☎2422003. •KHAMMAM ☎227698. •KAKINADA ☎2386638. •VIJAYAWADA ☎ 2630053. •THIRUPATI ☎2252878. •CUDDAPAH ☎224445. •KURNOOL ☎228770. •NELLORE ☎2327702. •GUNTUR ☎2238541. •VISAKHAPATNAM ☎2738892. •NIZAMABAD ☎235767. •BHIMAVARAM ☎229125. •KARIMNAGAR ☎2234883. •WARANGAL ☎ 2578946. •MIRYALGUDA ☎230130. •ANANTAPUR.**


విదేశీయులు
మన దేశంలో
అత్యున్నత పదవులు
చేపట్టకుండా
రాజ్యాంగాన్ని సవరించాలి
—బాబు
విదేశీయత
రాజకీయాల్లోనేనా అప్పుల్లో
అక్కర్లేదా అంటున్నాడు సార్!

కార్టూన్ కదంబం


తెహల్కా వారపత్రిక
నుంచి సార్!
ఇంటర్వ్యూ చేస్తారట
కెమెరా తీసుకొని
వస్తామంటున్నారు


భయపడకండి సార్,
సయోధ్య కుదర్చడానికి
వెళుతున్నా!
విభేదాలున్న నాయకుల్ని
సమావేశపరిచి సయోధ్య
కుదర్చాలి : బాబు

ఓరా!



ఏనుగుల ఫుట్‌బాల్

సర్కస్‌లో ఏనుగులు ఫుట్‌బాల్‌తో బఫూన్లను కొట్టడం చూస్తుంటాం. ఈ మధ్యన కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏనుగులు ఆగ్రహంతో మావటీలను చంపడం, ఊళ్ళమీద పడి 150 మంది మనుషులను చంపడం విన్నాం. దాంతో అస్సాం ప్రజలు కూడా ఆగ్రహించి దాదాపు 200 ఏనుగులను చంపివేశారు. ఈ సంఘటనలతో కలత చెందిన అధికారులు మనుషులకు, ఏనుగులకు మధ్య సఖ్యత కుదర్చడానికి ఒక మార్గం కనిపెట్టారు. జంతుసంరక్షణ, పర్యాటకాభివృద్ధి ధ్యేయంగా అస్సాం అటవీశాఖ, పర్యాటక శాఖ సంయుక్తంగా కజిరంగా జాతీయ పార్క్‌లో ఏనుగుల ఫుట్‌బాల్ క్రీడ ఏర్పాటుచేశాయి. వందకు పైగా ఏనుగులు పాల్గొన్న ఈ ఫుట్‌బాల్ క్రీడను పది వేలకు పైగా ప్రజలు కేరింతలు కొడుతూ వీక్షించారట. ఈ ఆటతో ఈశాన్యాన ఏనుగులు మనుషులకు మంచి మిత్రులయ్యాయని అధికారులు సంబరపడుతున్నారు. అస్సాం రాష్ట్రంలోనే దేశంలో అధికంగా 5000 ఏనుగులు సంచరిస్తున్నాయి. ఇపుడు నిర్వహించిన ఉత్సవంలో మొత్తం 150 ఏనుగులు పాల్గొన్నాయట. ప్రకృతిలో భాగమైన ఏనుగులకు మనమూ చోటివ్వాలని వాటిని శత్రువులుగా చూడరాదని అస్సాం అటవీశాఖ మంత్రి హితవు చెబుతున్నారు.

ఇది చర్చిల్ గారి చిలుక వయస్సు 104 ఏళ్ళు

చిలుకలు కలకాలం జీవిస్తాయంటారు. కొన్ని చిలుకలు 125 సంవత్సరాల పాటు కూడా బ్రతుకుతాయని చెబుతారు. ఇప్పుడు చెప్పుకోబోయేది ఇంగ్లాండ్‌ను ఏలిన విన్‌స్టన్ చర్చిల్ గారి చిలుక గురించి. దాని వయస్సు 104 ఏళ్ళట! ఇంగ్లాండ్ ప్రధానిగా చేసిన చర్చిల్ 1965లో చనిపోయారు. కాని ఆయన పెంపుడు చిలుక చార్లీ ఇంకా బ్రతికే ఉంది. చర్చిల్ ఆ చిలుకను ఒక నర్సరీ యజమాని నుండి కొన్నారు. చర్చిల్ చనిపోయిన తర్వాత దాని బాధ్యతను ఎవరికివ్వాలా అని ఆలోచించగా దాన్ని అమ్మిన వ్యక్తి మేనల్లుడు పీటర్ ఓరమ్ ముందుకు వచ్చాడట. ప్రస్తుతం చర్చిల్ గారి చిలుక ఓరమ్ సంరక్షణలో ఉంది!

ఈ కారు ఖరీదు 5 కోట్లే?!

సామాన్యుడు బతకడం కోసమే నానాపాట్లు పడుతుంటే డబ్బులెక్కువైనవారికి ఎలా ఖర్చు చేయాలో తెలియడం లేదట! అందుకే వారి కోసం విలాసవంతమైన వస్తువులు, వాహనాలు తయారు చేసి అనేక కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. మెర్సిడెజ్ బెంజ్ అనే ప్రసిద్ధ కార్ల కంపెనీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన, విలాసవంతమైన కారును భారత్ మార్కెట్లో ప్రవేశపెట్టింది. దాని ఖరీదు అక్షరాల 5 కోట్ల రూపాయలు. ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్ల ఎగ్జిబిషన్‌లో దీన్ని ప్రదర్శించగా అనేకమంది కోటీశ్వరులు కార్ల కోసం ఆర్డరిచ్చారట. 5 కోట్ల ఖరీదు చేసే ఆ కారులో ఎన్ని రకాల సౌకర్యాలు ఉంటాయో ఊహించుకోవలసిందే!



టి.మాధవి

మీట నొక్కితే చాలు..... ఓట్లేసే యంత్రాలు

ప్రపంచంలో అతి పెద్ద
పార్లమెంటరీ ప్రజాస్వామ్య
వ్యవస్థ గల దేశం మనది.
ఎన్నికలంటే వేల కోట్ల ఖర్చు.
వేల టన్నుల పేపర్లతో బ్యాలెట్ పత్రాల
ముద్రణ. పేపర్ కోసం పెద్ద విస్తీర్ణంలో
అడవుల నరికివేత.
రిగ్గింగ్ భయం.
నిరక్షరాస్యత వల్ల కట్టలుగా చెల్లని ఓట్లు.
ఓట్ల లెక్కింపు మొదలుపెట్టాక ఫలితాల కోసం
రోజుల తరబడి నిరీక్షణ.
రీకౌంటింగ్ అంటే మరో తలనొప్పి.
ఇపుడా భయాలేవీ లేవు.
పేపర్లతో పనిలేదు.
చెల్లని ఓట్ల భయమే లేదు.
కొద్ది గంటల్లో కౌంటింగ్ పూర్తి, ఫలితాల వెల్లడి
రీకౌంటింగ్ అవసరమే రాదు.
ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లతో ఇవన్నీ
సాధ్యమవుతున్నాయి.
హైదరాబాద్‌లోని కేంద్రప్రభుత్వ రంగ సంస్థ
అయిన ఇసిఐఎల్ వీటిని రూపొందించింది.
అనేక దేశాలకు కూడా వీటిని ఎగుమతి
చేస్తోంది.
దేశవ్యాప్తంగా త్వరలో జరగబోయే
లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా
పూర్తిస్థాయిలో వీటిని
వినియోగించనున్నారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మనిషి జీవితాన్ని శాసిస్తున్న రోజులివి. అన్నింటా ఎలక్ట్రానిక్స్ పరికరాలు ప్రవేశిస్తున్నాయి. కొద్ది సంవత్సరాల క్రితం వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ అంటే మనకు తెలియదు. దేశంలో వీటిని ప్రవేశపెట్టి 24 సంవత్సరాలైనా అనేక రకాల భయాలు, అనుమానాలతో వాటిని దూరంగా పెట్టారు. చివరకు భారత్ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) అక్షింతలు వేసిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు ప్రారంభించింది.

60 కోట్లకు పైగా ఓటర్లు ఉన్న ఈ దేశంలో ఎన్నికలు నిర్వహించడమంటే ఒక బృహత్తర యజ్ఞమే. వేల కోట్ల రూపాయల ఖర్చు, వేల టన్నుల పేపర్ వినియోగం, రోజుల తరబడి ఓట్ల లెక్కింపు.... ఇలా ఎన్నో సమస్యలు ఉంటాయి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ (ఈవిఎం) ప్రవేశించాక ఖర్చు కొంత మేర తగ్గడమే గాకుండా, పేపర్ వినియోగం పూర్తిగా తగ్గి అడవులకు కొంత ఉపశమనం కలిగింది. వీటి వల్ల అనేక సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి. రిగ్గింగ్ దాదాపు అసాధ్యమవుతుంది. చెల్లని ఓట్లు అంటూ ఉండవు. చెల్లని ఓట్లతోనే కొందరు అభ్యర్థుల జాతకాలు తారుమారవుతుంటాయి. ఓట్ల లెక్కింపు కూడా కొన్ని గంటల్లోనే పూర్తవుతుంది. అతి స్వల్ప వ్యవధిలో ఎన్నిసార్లయినా రీ కౌంటింగ్ జరుపుకోవచ్చు. ఫలితాలను 50 సంవత్సరాల వరకు భద్రపరుచుకోవచ్చు. నిరక్షరాస్యుడైనా ఇబ్బంది పడకుండా తన ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. తాను ఓటు వేయదలచిన అభ్యర్థికి కేటాయించిన ఎన్నికల గుర్తును గుర్తు పట్టగలిగితే చాలు. ఆ గుర్తు ఎదురుగా ఉన్న మీట నొక్కితే పని అయిపోతుంది. ప్రోగ్రాం సాఫ్ట్‌వేర్ మినహా మిగిలిన భాగాలన్నీ ఇసిఐఎల్ తయారుచేసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను ఎన్నికల సంఘానికి సమకూరుస్తోంది. ఒక్కో యూనిట్ పది వేల రూపాయలకు తయారవుతోంది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఈవిఎంలు తయారవుతున్నా ఇసిఐఎల్ తయారు చేస్తున్న

యంత్రాలు ప్రామాణికంగా ఉండటంతో అనేక దేశాలు వీటిని దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ విధంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యంలో ముఖ్య భాగమైన ఎన్నికల ప్రక్రియలో ఇసిఐఎల్ ఒక ముఖ్య భూమిక పోషిస్తోంది.

ఈవిఎంల చరిత్ర

1980లో తొలిసారిగా ఇసిఐఎల్ ఇంజినీర్లు ఎలక్ట్రానిక్స్ ఓటింగ్ మెషీన్స్(ఈవిఎం)కి రూపకల్పన చేశారు. నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి వాటి పనితీరును, ఉపయోగాలను వివరించారు. అధికారుల కృషిని మెచ్చుకున్న ఆమె మరిన్ని పరిశోధనల నిమిత్తం, తయారీ నిమిత్తం నిధులను కేటాయించారు. వాటిని వినియోగించడానికి కూడా అనుమతించారు. 1983లో తొలిసారిగా రాష్ట్రంలోని షాద్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికలోనూ, కేరళలో జరిగిన ఒక ఉప ఎన్నికలోనూ ఈ యంత్రాలను వినియోగించారు. ఆ ఉప ఎన్నికలో ఓట్ల లెక్కింపు కేవలం రెండు గంటల్లోనే పూర్తి చేసి ఫలితాలను ప్రకటించారు. మొదటిసారి ప్రయోగం జరిపిన ఈ రెండు చోట్ల ఫలితాలపై ఓడిన అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈవిఎంల పనితీరు పట్ల, ఫలితాల వెల్లడి పట్ల వారు అనుమానాలు వ్యక్తం చేశారు. కేసు విచారించిన కోర్టులు రెండున్నర సంవత్సరాల తర్వాత కూడా ఫలితాల్లో ఎటువంటి తేడా లేకపోవడంతో ఈవిఎంల పనితీరు పట్ల సంతృప్తితో ఎన్నికల ఫలితాలు సక్రమమేనంటూ తీర్పు నిచ్చాయి. దీంతో ఈవిఎంల పట్ల అప్పటివరకు అనేకమంది వెలిబుచ్చిన అనుమానాలు, చేసిన రాద్ధాంతాల్లో నిజం లేదని తేలిపోయింది. అయినా 1996 వరకు కేంద్రప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. ఆ ఏడాది కాగ్ తన నివేదికలో, ఈవిఎంలు తయారుచేసినా, వాటి వల్ల ఎటువంటి నష్టం లేదని తేలినా ఉపయోగించుకోకుండా మూలన పెట్టడాన్ని తప్పుపట్టింది. వీటికి కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిందని కేంద్రప్రభుత్వానికి అక్షింతలు వేసింది. అప్పుడు కేంద్రంలో ఉన్న యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఒక చట్టం ద్వారా ఈవిఎంల వినియోగానికి గల అడ్డంకులన్నీ తొలగించింది. అనంతరం 2000 సంవత్సరంలో గోవా అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో మొదటిసారిగా పూర్తి స్థాయిలో ఈవిఎంలను వినియోగించారు. అప్పటినుండి అన్ని ఉప ఎన్నికలకు ఉపయోగిస్తున్నారు. క్రమంగా వీటి పట్ల ఉన్న భయాలు,



ఎలా పని చేస్తుంది?

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాన్ని రెండు భాగాలుగా చెప్పవచ్చు.

మొదటిది కంట్రోల్ యూనిట్, రెండవది బ్యాలెటింగ్ యూనిట్.

బ్యాలెటింగ్ యూనిట్ ఒక పొడవైన కేబుల్‌తో కంట్రోల్ యూనిట్‌తో అనుసంధానింపబడి ఉంటుంది. పోలింగ్ సమయాన ఎవరైనా దుండగులు బ్యాలెటింగ్ యూనిట్‌కు కంట్రోల్ యూనిట్‌కు మధ్య సంబంధం తెంచివేయడానికి ప్రయత్నించినా సాధ్యం కాని రీతిలో కేబుల్ దీనికి శాశ్విత ప్రాతిపదికన కనెక్ట్ చేయబడి ఉంటుంది. బ్యాలెటింగ్ యూనిట్ పైభాగాన ఒక పారదర్శక ప్లాస్టిక్ పేపర్ కింద బ్యాలెట్ పేపర్ అమర్చి ఉంటుంది. బ్యాలెట్ పేపర్ అమర్చిన తర్వాత ఆ భాగాన్ని సీల్ చేస్తారు. ప్రతి అభ్యర్థి పేరు ఎదురుగా ఒక లైట్, బాణం గుర్తు ఉంటుంది. ఒక్కో బ్యాలెటింగ్ యూనిట్‌లో 16 మంది అభ్యర్థుల పేర్లను పొందుపర్చవచ్చు. అంతకు మించి అభ్యర్థులు ఉంటే మరో బ్యాలెటింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసి దాన్ని కూడా కంట్రోల్ యూనిట్‌కు అనుసంధానం చేస్తారు. ఈ విధంగా కంట్రోల్ యూనిట్ నాలుగు బ్యాలెటింగ్ యూనిట్లను అనుసంధానం చేసుకోగలదు. మొత్తం 64 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నా ఒక కంట్రోల్ యూనిట్ ద్వారా పోలింగ్ నిర్వహించవచ్చు.

కంట్రోల్ యూనిట్: కంట్రోల్ యూనిట్‌ను నాలుగు భాగాలుగా చెప్పుకోవచ్చు. డిస్‌ప్లే సెక్షన్, అభ్యర్థుల సెక్షన్, ఫలితాల సెక్షన్, బ్యాలెట్ సెక్షన్. డిస్‌ప్లే సెక్షన్‌లో ఆన్, బిజీ అనే పేరుతో రెండు లైట్ ఇండికేటర్స్ ఉంటాయి. ఆన్ స్విచ్ నొక్కితే ఆకుపచ్చ లైట్ వెలుగుతుంది. ఆ తర్వాతే మెషీన్ పనిచేయడం ప్రారంభమవుతుంది. బ్యాలెటింగ్ యూనిట్‌లో ఓటరు ఓటు వేసినపుడు బిజీ ల్యాంప్ వెలిగి ఆరుతుంది. అది ఎన్నిసార్లు వెలిగి ఆరితే అన్ని ఓట్లు పడినట్లు లెక్క. ఇక్కడే డిస్‌ప్లే ప్యానెల్స్ కూడా ఉంటాయి. వీటి ద్వారా మొత్తం అభ్యర్థుల సంఖ్య, మొత్తం ఎన్ని ఓట్లు పోలయ్యాయి?, ఎవరెవరికి ఎన్నెన్ని ఓట్లు వచ్చాయనే విషయం వెంటనే తెలుసుకోవచ్చు.

అభ్యర్థి సెట్ సెక్షన్‌లో అభ్యర్థుల పేర్లన్నీ రికార్డయి ఉంటాయి. ఇక్కడే ఒక బ్యాటరీ కూడా ఉంటుంది. ఇది 48 గంటల పాటు ఏకబిగిన పనిచేస్తుంది.

ఫలితాల సెక్షన్‌లో నాలుగు విభాగాలుంటాయి. పోలింగ్ పూర్తయిన తర్వాత క్లోజ్ అని ఉన్న బటన్‌పై నొక్కితే ఇక బ్యాలెటింగ్ యూనిట్‌తో సంబంధాలు తెగిపోతాయి. రెండుగా ఉన్న రిజల్టింగ్ విభాగాల్లో అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు తెలుస్తాయి. ఇక్కడ గల క్లియర్ బటన్ నొక్కితే అప్పటి వరకు కంట్రోల్ యూనిట్‌లో రికార్డయిన ఓట్ల వివరాలన్నీ తుడిచివేయబడతాయి.



బ్యాలెటింగ్ సెక్షన్‌లో గల బ్యాలెట్ బటన్ నొక్కితేనే ఓటరు ఓటు వేయగలడు. ఓటు వేసే ప్రతిసారీ బ్యాలెట్ బటన్‌ను అధికారి నొక్కుతాడు. అందువల్ల బ్యాలెట్ పత్రాల మాదిరిగా ఒక్కసారే వంద పేపర్లు గుంజుకుని అన్నింటిపై ముద్ర వేసేసి బ్యాలెట్ పెట్టెలో వేసే మాస్ రిగ్గింగ్ ఇక్కడ సాధ్యం కాదు. ఒకసారి ఓటరు ఓటు వేసి వెళ్ళిపోయాక, మరో ఓటరు వస్తే మరలా బ్యాలెట్ బటన్ నొక్కవలసిందే. లేకుంటే అది పనిచేయదు. ఈ విధంగా రిగ్గింగ్‌ను ఈవిఎంలు నిరోధించగలవు. ప్రిసైడింగ్ అధికారులు సహకరించినపుడే పోలింగ్‌లో ఏవైనా అవకతవకలకు సాధ్యమవుతుంది. ఇక్కడ ముద్రలు వేసే పద్ధతి లేదు గనుక చెల్లని ఓటు ప్రసక్తే రాదు. ప్రతి ఓటూ ఎవరో ఒక అభ్యర్థికి తప్పనిసరిగా పడుతుంది.

పోలింగ్‌కు ముందు ఏర్పాట్లు

పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలో ప్రిసైడింగ్ అధికారి కొన్ని విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అప్పటికి వారం ముందే వాటిలో అభ్యర్థుల పేర్లు రికార్డు చేయబడి ఉంటాయి. ముందుగా అందులోని అభ్యర్థులకు ఓట్లేమీ లేవనే విషయాన్ని వివిధ పార్టీల ఏజంట్లకు రుజువు చేయాలి. ప్రతి అభ్యర్థి పేరు ఎదురుగా 'జీరో'లే కనిపిస్తాయి. అనంతరం 'మాక్‌పోల్' నిర్వహిస్తారు. ఇందుకు గాను ప్రతి ఏజెంట్‌ను పిలిచి వారికిష్టమైన వారికి ఒక ఓటేయమని చెబుతాడు. ఏజంట్లందరూ వేసిన ఓట్లను వారితోనే లెక్కించి చూస్తాడు. అనంతరం మెషీన్‌లో టోటల్ చూసి సరి చూసుకుంటారు. తర్వాత క్లోజ్ బటన్ నొక్కగానే బ్యాలెటింగ్ యూనిట్‌తో కంట్రోల్ యూనిట్ సంబంధాలు కోల్పోతుంది. అప్పుడు డిస్‌ప్లేలో అభ్యర్థుల సంఖ్య, మొత్తం పోలైన ఓట్ల సంఖ్య, వరుసగా వారికి పోలైన ఓట్ల సంఖ్యను చూపిస్తుంది. చివరగా క్లియర్ బటన్ నొక్కగానే అప్పటివరకు అందులో ఉన్న సమాచారమంతా తుడిచివేయబడుతుంది. మరలా కంట్రోల్ యూనిట్‌లో ఏ అభ్యర్థికి ఓట్లు లేవనే విషయం వారికి చూపిస్తారు. మాక్‌పోల్ పూర్తయిన తర్వాత ఫలితాల సెక్షన్‌ను సీల్ చేస్తారు. సీల్ చేయడానికి ముందు ఎన్నికల సంఘం ద్వారా సీరియల్ నంబర్ ముద్రించబడిన ఒక ఆకుపచ్చ కాగితాన్ని సీల్ కింద ఉంచుతారు. ఈ కాగితం నాసిక్‌లోని ప్రభుత్వ ముద్రణాలయంలో ముద్రిస్తారు. ఆ కాగితం మీద ప్రిసైడింగ్ అధికారి సంతకంతో బాటు, అక్కడగల అభ్యర్థుల ఏజెంట్లందరూ సంతకాలు చేస్తారు. ఆ తర్వాతే సీల్ చేస్తారు. ఓట్లు లెక్కించే సమయంలో ఈ సీల్‌ను ఓపెన్ చేసి ఫలితాల బటన్స్ ఉపయోగించాలి. అప్పుడు కూడా వివిధపార్టీల అభ్యర్థుల తరుపు ఏజంట్లు అక్కడే ఉంటారు గనుక ఆ సీల్‌కు ఏదైనా మార్పులు జరిగితే వెంటనే తెలిసిపోతుంది.



అనుమానాలు అందరిలో తొలగిపోయాయి. గత డిసెంబర్‌లో జరిగిన గత ఏడాది జరిగిన అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు యంత్రాలనే వినియోగించారు. వాడకం పెరగడం వల్ల ఈవిఎంల ఉత్పత్తి కూడా పెరిగింది. కొద్ది నెలల్లో జరగబోయే సాధారణ ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాలకు జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఈవిఎంలను పూర్తి స్థాయిలో ఉపయోగించడానికి ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా అవసరమయ్యే 10 లక్షల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో సగం ఇసిఐఎల్‌కు, మిగిలిన వాటిని బెంగుళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌కు ఆర్డరిచ్చింది. అంతకు ముందు నష్టాల్లో కూరుకుపోయిన ఇసిఐఎల్‌కు ఈవిఎంల ఆర్డర్లతో కొత్త ఊపిరి వచ్చింది. ఇప్పటికే 4.35 లక్షల యూనిట్లను తయారు చేసి అప్పగించేసింది. మిగిలిన వాటిని మార్చి ఆఖరుకు ఇవ్వడానికి సిద్ధం చేస్తోంది.

అపోహలు అధిగమించిన తీరు

ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో 1983లో ఉప ఎన్నికలు జరిగినపుడు ఈవిఎంలను వినియోగించగా ఓడిన అభ్యర్థులు ఫలితాలను కోర్టులో సవాల్ చేశారు. రెండున్నర సంవత్సరాల పాటు వాటిని పరీక్షకు నిలిపి, ఆ తర్వాత కూడా వాటిలో ఫలితాలు మారకుండా ఉండటాన్ని గమనించిన న్యాయస్థానం ఓటింగ్ యంత్రాలను సరైనవిగా ప్రకటించి, ఫలితాలు సక్రమమేనని ధృవీకరించింది.



పంజాబ్ ఉపఎన్నికలో ఓటింగ్ యంత్రాలను ఉపయోగించినపుడు కెప్టెన్ అమరీందర్‌సింగ్ స్వయంగా ఒక యంత్రాన్ని తయారుచేయించుకుని వచ్చారు. దీనిలో ఓట్లు ఎవరికి వేసినా వారికి కావలసిన అభ్యర్థికే అన్ని ఓట్లు పడేవిధంగా చేయవచ్చుని ఆరోపిస్తూ ఇసిఐఎల్ తయారుచేసిన ఈవిఎంలను పనితీరును తప్పుపట్టారు. అయితే ఇసిఐఎల్ ఇంజనీర్లు ఆ యంత్రాన్ని పక్కన బెట్టి తమ ఈవిఎంను ఇచ్చి ఆయన చెప్పినటువంటి మోసపు పనులను తమ యంత్రంలో చేయాల్సిందిగా సవాల్ చేశారు. కెప్టెన్ అమరీందర్ తరపున వచ్చిన 15 మంది సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇంజనీర్లు అనేక విధాల ప్రయత్నించినా దాని ఫలితంలో, పనితీరులో ఎటువంటి మార్పులు చేయలేక వెనుదిరిగారు.

మరోచోట ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ముట్టుకుంటే షాక్ కొడుతుందని కొందరు దుష్ప్రచారం చేశారు. ఈ విషయం తెలిసిన ఇసిఐఎల్ ఇంజనీర్లు రిక్షాలో ఈవిఎంను పెట్టుకుని నియోజకవర్గమంతా తిరిగి దాని పనితీరును వివరించారు. ఈవిఎం బ్యాటరీతో మాత్రమే పనిచేస్తుంది. కనుక షాక్ కొట్టే అవకాశమే లేదు.

బీహార్‌లో ఉప ఎన్నికలు జరిగినపుడు ఓటమి తప్పదని భావించిన ఒక అభ్యర్థి కొన్ని మెషిన్లను గంగానదిలో పారవేశాడు. గజ ఈతగాళ్ళు ఆరు గంటల పాటు వెతికి వాటిని బయటకు తీసారు. వెంటనే రంగంలోకి దిగిన ఇసిఐఎల్ ఇంజనీర్లు రెండు గంటల పాటు వాటిని ఆరబెట్టి ఫలితాలు బయటికి తీశారు. ఈ సంఘటనతో దేశమంతా ఇసిఐఎల్ గొప్పతనం గురించి మారుమ్రోగింది.

ప్రజల్లో కలుగుతున్న అపోహలను తొలగించడానికి ఇసిఐఎల్ ఇంజనీర్లు ఎప్పటికపుడు ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ వీటి పట్ల కొందరు దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు. వీటితో మోసం చేయవచ్చని, ఓట్లు వేసిన తర్వాత మరలా మార్చి వేయవచ్చని కొందరు ఇప్పటికీ అపోహపడుతున్నారు. ఈ అనుమానాలపై ఇసిఐఎల్ అధికారి ఒకరు వివరణ ఇస్తూ, ఒకసారి ఈవిఎంలను తయారు చేసిన తర్వాత వాటి పనిని, అందులోని ఫలితాలను మార్చడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన ప్రోగ్రాం సాఫ్ట్‌వేర్ జపాన్‌లోని హిటాచీ కంపెనీ అంతర్జాతీయ చట్టాలకు లోబడి మనకు సరఫరా చేస్తోందని ఆ ప్రోగ్రాంను ఈవిఎంలో శాశ్వత ప్రాతిపదికన నిక్షిప్తం చేస్తామని ఆయన చెప్పారు. దీనిలో ఉపయోగించే సాఫ్ట్‌వేర్ ఏమిటో ఎవరికీ తెలియదని స్పష్టం చేశారు. అన్ని బాలారిష్టాలను అధిగమించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు తొలిసారిగి దేశమంతటా రంగంలోకి దిగి వివిధ రాజకీయ పక్షాల భవిష్యత్‌ను తేల్చనున్నాయి. ✦

సాలెగో(గూ)డు

బింగి సత్యనారాయణ

రాములూ...ఫోన్...! అని ఎదురింట్లోంచికేక. ఇంట్లో దిగాలుగా కూర్చున్న రాములు ఆమాటవిని పక్కన పిడుగుపడ్డట్టుగా ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు. పక్కన కూర్చున్న కూతురు దిగ్గున లేచి పరుగెత్తింది. ఆ ఫోన్‌కాల్ ఎక్కడ నుండి వచ్చిందో తాను ఊహించగలడు. సిరిపురంలోనున్న తన పెద్ద కూతురు ధనలక్ష్మినుండని, ఎందుకు చేసిందో కూడా తెలుసు. ఈ మధ్యకాలంలో అక్కడ నుండి రావడం మామూలైపోయింది. ఇందాక వెళ్లిన కూతురు ఊపిరి బిగపట్టుకునివచ్చి "నాయినా ! అక్కఫోన్ జేసింది. నిన్ను జల్ది రమ్మంది." అందిరొప్పుతూ

"ఎందుకు...?" అన్నాడు తనకు తెలిసినా తెలియనివాడిలా "ఏమో...! నాకు తెల్వదు...నువ్వు జల్దిపోవే!"

అసహనంగా లేచి పరుగెత్తినట్టుగా గబగబానడిచి ఫోన్ దగ్గరగా వెళ్లాడు. వణుకుతున్న చేతులతో రిసీవర్ మెల్లిగా అందుకుని, "హలో...! అన్నాడు నూతిలోంచి అన్నట్టుగా నిజం చెప్పాలంటే తనమాట తనకీ వినబడలేదు.

"ఆ..ఆ..ఈడ అందరు మంచిగనే ఉన్నరు." అన్నాడు లేనినవ్వును తెచ్చి పెట్టుకుంటూ "ఆడ మీరెట్లున్నరు బిడ్డా !?"

"....." రిసీవర్‌లోంచి మాటలకు బదులు ఏడుపు వినవస్తున్నది. తన కూతురు పరిస్థితి అర్థమయినా, "ఏమైందమ్మా...ఏడుస్తున్నవు !?" అన్నాడు ఆందోళనగా "నాయినా... ఈడ నా పరిస్థితి బాలేదు. నువ్వు నా పెండ్లికి తక్కువబెట్టిన కట్నంపైసలు తీసుకురమ్మని తిడ్తుంద్రు.కొడ్తుంద్రు. నీ పరిస్థితి నాకు తెల్సునాయినా... ఈళ్లకు గూడతెల్సు... ఐనా గవన్నీ ఈళ్లకు అనవసరమంట. పైసలు ఈ రెండమూడు రోజుల్లో గావలంట. లేకుంటే నన్ను ఇంటిమీదికి ఇడ్సిపెడ్తరంట. గదిగాకనిన్ను... నిన్ను నోటితోని చెప్పలేని మాటలు తిడ్తుంద్రు. అంతచాతగానోడు కట్నం ఎందుకొప్పుకోవాలె ! పెండ్లెందుకు జెయాలె ! అస్సలు గసుమంటోడు పిల్లలు కనకుండా ఉండాల్సిందని ఇంటికొచ్చినోళ్లందరికి అడగకున్నా చెబుతుంద్రు. నాయినా... నువ్వు ఇస్తానన్న వాయిదాలు దాటిన సంది మా అత్తఇంకెక్కువగా పోరు షురూజేసింది. మా తమ్ముడి బిడ్డను జెసుకున్న మంచిగుండెది. ఐదులక్షల కట్నం ఇస్తమన్నరు. కాకపోతేగా పిల్ల జరనల్లగుంటది. పొట్టిగుంటది. దాన్ని ఇడ్సిపెట్టిగిది ఎర్రగబుర్రగున్నదని ఈ అవులగాడు జెస్కుండు.... ఇగో చివరిసారిగా చెబుతున్నం. మినాయిన ఏంజేస్తడో మాకెర్కలేదు. మాకు కట్నం పైసల్‌మొత్తంగావలె పోయి తీస్కురా..!లెకుంటే అడ్నెఉండు..." ఏడుస్తూ తన గుండెలోని రోదనంతా చెప్పుకుంటూ పోతూనే ఉంది. ధనలక్ష్మి వింటున్న రాములు కళ్లలో నీళ్లు గిర్రునతిరిగాయి. తాను నిల్చున్నఇంటివాళ్లు ఏమనుకుంటారోనని ఉప్పెనలా వస్తున్న దు:ఖాన్ని అతికష్టమ్మీద దిగమింగుకున్నాడు. చివరగా జీరపోయిన గొంతుతో " ఈఐదారురోజుల్లో నేనుపైసల్ ఎట్లనన్నా జేస్కునివస్తానమ్మ !" అని మెల్లిగా అని ఫోన్ పెట్టి బయటికి భారంగా అడుగులేసి కళ్లు తుడుచుకున్నాడు. కూతురితో భరోసాగా మాటయితే అన్నాడు కాని డబ్బులు ఎలా తీసుకురావాలనే ఆలోచనల్లో నడకసాగించాడు. ఒకటా రెండా ఇరవైవేలు.! భారంగా అడుగులేస్తున్న అతని ఆలోచనల్లో అమాయకమైన కూతురిమొహం కదలాడింది. పెళ్లయిన ఏడాది కాలంలోనే నాలుగైదు పర్యాయములు పుట్టింటికిరావడం... ఊరిపెద్దమనుషులలో లేక జమానతుగా మేమిస్తాం డబ్బులు... అనే హామీమాటలో ఇన్నిరోజులుకాలాన్ని గడిపేశాయి. కాని ఇప్పుడు రాములు ఒకప్పటిలా మాటమీద నిలబడే మనిషి కాదని వారిలో పూర్తిగా



నమ్మకం ఏర్పడింది. ఒకప్పుడు మాటమీద నిలబడే నికార్సయిన మాట, మట్టిలో కలిసిపోయింది. పలుకుబడీపోయింది. ఇంట్లోకెళ్లి దిగాలుగా గోడకు చేరగిలిపడ్డాడు. శూన్యంలోకి చూస్తున్న భర్త ముందర కూర్చుని, "ఏమందయ్యా... ధనమ్మా...!" అంది లక్ష్మి ఆందోళనగా మెల్లిగా భార్య వేపు చూసిన అతనికళ్లలో నీళ్లునిండుకున్నాయి. లక్ష్మికి ఏమీ అర్థంకాక అయోమయంగా, "ఏమందయ్యా...! "అందిఆదుర్దాగా దుంఖంతో పూడుకుపోయిన గొంతుపెగల్చుకుని, "ధనమ్మని మస్తు బాధలు పెడ్తుండ్రంటా... మనం ఒప్పుకున్న కట్నం పైసలీయకుంటే ఇడ్సిపెడ్తరంట.... మనమిచ్చిన కట్నం మనకిస్తరంట... ఇంకోదాన్ని తెచ్చి పెండ్లిజెస్తరంట... ఇదివరకు మాటల్తో ఉన్న పోరు...దెబ్బలదాక వచ్చిందంట. ఆ మాటలు... బాధలు... భరించేకన్న ఏబాయిలనన్నాపడి సస్తానన్నదే..." అని భోరున ఏడ్చాడు. అతనితోపాటు లక్ష్మి కూడా ఏడ్చింది. కాసేపటికి లక్ష్మి తేరుకుని, " మన అల్లుడు ఏమంటలేడా ?" "గాయనేమన్నంటే బాగానే ఉండేది. గింతదాక వచ్చేది కాదు. ఆళ్ల అమ్మనాయిన ఎంతజెప్పితే అంతా. ఆళ్లమాటకు ఎదురుజెప్పే ధైర్యం లేదు."

"ఆఖరికి నువ్వేమన్నవు ధనమ్మతోటి"

" ఐదారు రోజుల్లో పైసల్ తీస్కుని వస్తనన్నా..."

"ఐదారు రోజుల్లోనా !?" ఆ మాటల్లో ఆశ్చర్యం... తడబాటు....

" మల్లా నాకేం జెప్పాలో తోయలేదే'

"......."

"ధనమ్మ బాధలు ఇంటుంటే ఈడికి రమ్మనాలని ఉన్నా, అన్లేకపోయానే అది ఈడికి వచ్చినా ఏం మంచిగుంటదిజెప్పు. మనతోపాటే ఉపాసాలుండాలే. ఐనా అదిఈడికి వస్తే, ఆళ్లుతోల్కపోనికిరారు. గందుకనే సప్పుడుజేయలేదే !" అన్నాడు బాధగా

"గిప్పుడేం జేద్దామనుకుంటున్నావయ్యా...! ఏంజేయ్యాలో తోస్తలేదే.."

"ఏడనన్నా అప్పు...." అర్థోక్తిగా ఆపేసింది. ఆ మాటవినగానే వేదాంతధోరణిలో చిన్నగా నవ్వి. " అప్పా !?" అన్నాడు. ఉదయం తనింటికి కూడబలుక్కుని వచ్చినట్టుగా, కూతురి పెండ్లికి అప్పుఇచ్చినవాళ్లు, చిట్టీల వాళ్ల వరసరాకలు.. వారి కఠినమైనమాటలు రాములుని మానసికంగా చంపేశాయి. అది గుర్తుకు తెచ్చుకుని ధీర్ఘంగా నిట్టూర్చి " ఎవరిస్తారే !? ఇప్పటికే మన బిడ్డ అన్నంలవడ్తదని., మంచి సంబంధమని... ఒకడేకొడుకని, ఎన్నడూ అప్పుజేయనోన్ని... పెండ్లి కోసం మిత్తిలకు తెచ్చినా, చిట్టిలెత్తినా..." ఇద్దరూ కాసేపు మౌనంగా ఉండిపోయారు. రాములు తన ఇంటి వంక ఓసారి చూశాడు. బీటలు బారిన గోడలు.. వాన వస్తే ఇంట్లో ఉన్న గిన్నెలకు పని పెట్టేపైకప్పు చిల్లులు... గత్యంతరం లేక ఆ ఇల్లు అమ్మితే వచ్చేది ఓ పదివేలు... అంతకన్నా ఎక్కువ రాదు ఆ ఊళ్లో. భార్య మెడవంక చూశాడు. పసుపుతాడుతోబోసిగా ఉంది. దాని చివరన వీసమెత్తు బంగారంలేదు. ఒక పసుపుకొమ్ముందన్నా విషయం వారిద్దరికే తెలుసు. కనీసం చెవులకమ్మలు కూడ గిల్టువే ! ఇవే గత రెండు నెలలుగా ఆహార మార్పిడికి గురయ్యాయి. కారణం తనకు పని లేదు. ఇంత కాలం తన మనుగడకు మూలమైన తన పని యంత్రంపైకి చూపు మరలింది.... మగ్గం... మోడుబారి... సాలెగూడులతో బోసిగా ఉందామగ్గం.... తన చేతితో విభిన్న కళారూపాలను సృష్టించే యంత్రమే మరి. రంగురంగుల నూలుపోగుల దారాలతో... డిజైన్‌లతో నిండుగా ఉండేది. కాని అది ఒకప్పుడు. రాములా గుంతమగ్గంలోకి వెళ్లి పలకకొట్టక దాదాపు మూడు నెలలయ్యింది. కారణం కూతురి పెళ్లికాగానే స్వంత పెట్టుబడి తయారీ నుండి కూలీకి నేసేస్థాయికి దిగజారింది తన బతుకు. తన మగ్గానికి నేత నూలు ధరలు, నింగిలోని చుక్కల్తో కోలాటం వేయటంతో, తన మగ్గానికి నేత నిచ్చేసేఠ్, నేను నేయించలేనని, వేరే ఎవరినైనా అడుగమని నిక్కచ్చిగా చెప్పి ఇవ్వడం మానేశాడు. దాదాపుగా ఊళ్లో సేట్లందరిది అదేమాట... అదే పరిస్థితి. అదీగాక తామునేసిన చీరలు సంఘంలో గుట్టలుగుట్టలుగా పేరుకుపోయాయి. గవర్నమెంట్ కొనుగోలు చేయలేదు. ఇదివరలో చేసినా డబ్బులూ ఇవ్వలేదు. ఈ కారణాల చేత ఊళ్లో చాలమంది కూలీమగ్గాలను నేయించటం బంద్ చేశారు. అలా పని కోల్పోయిన వాళ్లు, భివాండీ, సూరత్, షోలపూర్... ప్రాంతాలకు పవర్‌లూమ్స్ నడపడానికి వెళ్లి, అక్కడ అదే పరిస్థితి నెలకొనడంతో ఉండేవాళ్లు ఉన్నారు. వచ్చే వాళ్లు వచ్చారు. ఈసారి రాములు చూపు ఓమూల దీనంగా కూర్చున్న తన ముగ్గురి కూతుళ్లపై పడ్డది. వారి మొహాలు పాలిపోయి ఉన్నాయి. రెండునెలలుగా ఒంటిపూటతో రోజుల్ని నెట్టుకుంటూ వస్తున్నారు. కాని గత రెండు రోజులుగా పొయ్యిలోని పిల్లిలేవనంతగా పరిస్థితి మరింత దుర్భరమైంది. ఇంట్లో బియ్యపు గింజలేదు. తమతోపాటే ఆ రెండు రోజులు శివరాత్రులు చేశారా కూతుళ్లు. ఇంతలో ఇంటిముందు హీరోహోండా ఆగినచప్పుడయ్యింది. ఆ దిగిన వ్యక్తి సరాసరి రాములు ఇంట్లోకి వెళ్లి కూర్చీలాక్కుని తనకుతానే కూర్చున్నాడు. ఏనుగులాంటి భారీకాయం చూడగానే రాములుగుండె గుభేలుమంది. ఎందుకంటే అతనిలాగే అతనికిచ్చే అప్పుకూడ ఉంది. చప్పున లేచి జీర్ణావస్థలోనున్న లుంగీని పైకి కట్టి దండంపెట్టాడు. ఆ వచ్చిన వ్యక్తి తనని నఖశిఖ పర్యంతం గమనించాడు. మాసిన గడ్డంతో... ఎముకల గూడులా ఉన్నాడు రాములు. చూస్తున్న వ్యక్తి కళ్లలో ఆవేశం మాయమై, కరుణరసం తొణికిసలాడింది. అలాగే ఉంటే డబ్బులు రాలవనే సిద్ధాంతం నమ్మినవాడు కాబట్టి, ఆ భావాల్ని క్షణంలో మార్చుకుని, రాములు ఏదో చెప్పే లోపలే నానా రభస చేసి రోడ్డుమీదికీడ్చాడు. చుట్టు పక్కల వారు సర్కసు చూసినంత వింతగా చూస్తున్నారు. తనకు ఓపికున్నంత వరకు తిట్టి, రేపొస్తాను నా డబ్బులు నాక్కావాలని కరాఖండిగా చెప్పి రాకెట్‌లా తుర్రుమన్నాడు. నిల్చున్న ఇరుగూపొరుగు వారిలో గుసగుసలు మొదలయ్యాయి. అప్పటికే సగం చచ్చిన రాములు తనకున్న కాస్త పరువు కాస్త రోడ్డుకెక్కడంతో ఆవేశంతో ఇంట్లోకి వెళ్లి వీధి తలుపులు చేరవేశాడు. ఓ దగ్గర కూర్చుని దీర్ఘంగా ఆలోచించసాగాడు. ఇంతకాలం ప్రాణంలా కాపాడుకొస్తున్న పరువు, మర్యాద మట్టిలో కలిశాయి. కన్న బిడ్డలకు కడుపు నిండ తిండిపెట్టలేని నిర్భాగ్యుణ్ణి... అసమర్థుణ్ణి. అస్సలీలోకంలో ఉండి ఏం ఉద్ధరించాలి." అని అనుకుని ఒక నిర్ణయానికొచ్చిన వాడిలా లేచాడు. తనలో సగభాగమైన అర్ధాంగికి ఆ నిర్ణయాన్ని చెప్పాడు. సరేనన్నట్టుగా తలవూపింది. అదే ఆవేశంలో ఇంట్లోకి వెళ్లి పోపుడబ్బాలన్ని వెతికాడు. చిల్లిగవ్వలేదు. చివరగా దేవుడి ఫోటోలున్న షెల్ఫ్ కనబడింది. అందులో వారు ఎప్పుడో గుట్టకు వెళదామని జమ చేసుకుంటున్న గల్లగురిగి కనబడింది. దగ్గరగా వెళ్లి నమస్కారం పెట్టి.. "స్వామి..! నీ దగ్గరకు రావటానికే వేసుకున్న పైసలు అందుకోసమే తీసుకుంటున్న... తప్పయితే క్షమించు.." అని తీసుకుని పగలగొట్టాడు. ఓ పది రుపాయలపైనే చిల్లర దొరికింది. చిన్న కూతురికి ఏదో చెప్పి బయటికి పంపించాడు. వెళ్లినంత వేగంగా రెండు మినీకూల్‌డ్రింక్‌లతో తిరిగొచ్చింది. తలుపులేసి గడియపెట్టాడు. ఇంట్లో ఉన్న పట్టురంగుల డబ్బాల దగ్గరికి వెళ్లి ఏదో గబగబా వెతకసాగాడు. పిల్లలకు తండ్రి ప్రవర్తన అర్థంకాక పిచ్చిచూపులు చూస్తున్నారు. చాలకాలంగా భద్రంగా ఉన్న ఓ పొట్లాన్ని అందుకుని వచ్చినట్టింట్లో కూర్చున్నాడు. పొట్లం విప్పాడు...ముక్కు పుటాలదిరిపోయేంలా ఘాటువాసన... అదినైట్రేట్. నిల్చున్న పిల్లల్ని ఓ గదిలోకి వెళ్లమని గదమాయించాడు. వణుకుతున్న చేతులతో కూల్‌డ్రింక్స్‌లో కలిపాడు. ఎదురుగా వచ్చి కూర్చుంది లక్ష్మి'' లక్ష్మి...! క్షమించమన్నట్టుగా చేతులు జోడించాడు సజలనేత్రాలతో. వద్దన్నట్టుగా తలవూపి చేతుల్ని కిందికి దించింది. డ్రింక్స్‌ని చెరొకటి అందుకునే లోపే, ముగ్గురు పిల్లలు అక్కడికొచ్చారు. " నాయినా... మాకు పొయ్యి..." అన్నారు ముక్త కంఠంతో వెనకాల పెట్టుకువచ్చిన గ్లాసులను

ముందుకుచాచుతూ. అలా అన్న పసిమొహాలను చూసి వారి హృదయాలు చలించిపోయాయి. " నాయనా... సచ్చేదేదో అందరం కలిసేసద్దాం మీరు లేకుండా మేం ఎట్లా బతుకుతామనుకున్నారు." అంది ఓ కూతురు అలా అనగానే కూతుళ్లని దగ్గరగా హత్తుకుని బిగ్గరగా ఏడ్చారు భార్యాభర్తలు. కాసేపటికి కంపితహస్తాలతో ఖాళీగ్లాసులు నింపాడు " అమ్మా....! మీ నాన్నని జూస్కుంటే ఏమనిపిస్తలేదా !? అన్నాడు రాములు కూతుళ్ల వంక చూస్తూ " ఉహూ !" అన్నారు. ముక్తకంఠంతో

ఎందుకో ఒకసారి అందరిమొహాలు ఒకరికొకరు చూసుకున్నారు బేలగా ఆచూపుల్లో అర్థం వీడ్కోలుకు సరిసమానంగా ఉంది. కాగితం పెన్ను అందుకుని, మా చావుకు కారణం ఎవరు కారు. మా పరిస్థితులు... దారిద్ర్యం... ఆకలి... తిండిలేని ఆకలి... ఔను ఆకలి... " అని వారికి తోచింది రాసి వరసగా సంతకాలు పెట్టారు. అదే ఉత్తరంలో చివరన చిన్న కూతురు... నా స్కూలు టీచర్లకు, నా స్నేహితులకు నమస్కారములు. నాకు తెలిసితెలియక మిమ్మల్ని బాధపెట్టినట్టయితే, క్షమిస్తారు కదూ !

ఇట్లు
మీ స్వప్న

రాములుతోపాటు అందరూ గ్లాసులు అందుకున్నారు. వారి వంక చూశాడు. మేమూ సిద్ధమేననే భావన కనిపించింది వారి కళ్లల్లో. అందరూ ఒకరి మొహాలు ఒకరు చూసుకుని చెమర్చిన కళ్లతో ఒక్క గుటక వేశారు. కొన్ని నిముషాల్లోనే కాళ్లు చేతులు నేలకు కొట్టుకుని, ప్రాణాలు గాల్లోకలిసిపోయాయి.

తెలవారింది. శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఊరిలో ఉత్సవసంబరం కొన్ని గంటల్లోనే సద్దుమణిగింది. ఇప్పుడా ఊరి మధ్యలోనున్న వారికి రెండు మేళాల చప్పుడు వినబడుతోంది. వూరికి దూరంగానే కొండపైనున్న గుడిమైకులోంచి శ్రీ సీతారాముల పెళ్లిమేళం. రాములు ఇంటి ముందు చావుమేళం. ✦

తనదాకా వస్తే..!

మాదుగుండు కృష్ణ

ఎమ్మిగనూరు ముగిలిపేటలో పూరి గుడిసెలు చాలా వున్నాయి. అక్కడంతా పేదవారే. కష్టపడి మగ్గం నేసి జీవిస్తారు. తల్లీపిల్లా నేత నేస్తేనే జీవనం సాగుతుంది. లేకపోతే వారికి తిండి కూడా వుండదు. గింజలు తప్ప ఏదైనా కొనుక్కోవాలన్నా అదనపు భారమే అవుతుంది వారికి.

సోమప్ప కూడా ఒక గుడిసెలో అదే పేటలో వుంటున్నాడు. అతని భార్య దానమ్మ కొంచెం తొందర మనిషి. ఆ కుటుంబంలో పద్మ కొత్తగా వచ్చిన కోడలు పిల్ల. మంచి తెలివిగలది. సున్నితమైన మనసుగలది.

ఒకరోజు కాలు జారి పడడంతో చంకలోని కడవ పగిలిపోయింది. దాంతో ఆమె గుండె జల్లుమంది. భయపడుతూ వెళ్లి అత్తకు విషయం చెప్పింది.

"పొగరుబోతు పిల్లా! కళ్లు నెత్తికున్నాయేం నీకు. చక్కటి కడవను పగలగొట్టి నాశనం చేశావే. ఆ డబ్బులు తీరేదాకా నీకు కూడు పెట్టనే... చావు" పళ్లు కొరుకుతూ చెడామడా తిట్టింది.

కోడలు తల దించుకొని ఏడ్చింది. దాంతో ఆమెకు మరింత కోపం వచ్చి, "చాల్చాల్లే! ఆపు నీ ఏడుపు" అని అరిచింది అత్త.

అప్పుడే ఇంట్లోకి అడుగుపెడ్తున్న సోమప్ప చూసి 'ఏమే నోరు చేసుకుంటున్నావ్. ఎందుకు?' అని అడిగాడు.

"నీ కోడలు కడవ పగలగొట్టింది. కొత్తది తెచ్చుకోవాలంటే ఒకరు సగం పూట మగ్గం నేసింది సరిపోతుంది" అంటూ కేకలేసింది.

"పగిలితే దాన్నేం చేయమంటావ్. చెయ్యి జారో. కాలు జారో పోయుంటుంది" శాంతింపజేయడానికి ప్రయత్నించాడు సోమప్ప.

"అవును. చూడు మామయ్యా. చెయ్యి కూడా గీరుకుపోయింది" అంది మెల్లగా కోడలు.

"వగలగొట్టింది గాక సమర్థించమంటావా? నిన్ను.. నిన్ను..." అంటూ రెండు చెంపలూ వాయించింది ఆవేశాన్ని ఆపుకోలేక అత్త.

"ఎందుకలా కొడ్తావు? నువ్వు

మనిషివేనా?" కోపంగా అంది కోడలు.

"ఏమే ఎంతలేసి మాటలన్నావ్. నీకు భయభక్తులు లేవే. పో.. మీ తల్లింటికి" గెంటేసింది అత్త.

"చేసింది చిన్న తప్పే అయినా చాలా పెద్ద శిక్ష వేశావు. పొరపాటు నీది. అలా చేయకూడదు. జారవిడిస్తే పగిలిపోయే లక్షణం కలది కడవ. నీకే కాదు. ఎవరికైనా పొరపాటున జారవచ్చు. అంతమాత్రానికే తప్పు పట్టకూడదు" అని చెప్పాడు సోమప్ప.

"చాల్లేండి. మీరేం మాట్లాడ్తారు? వూరుకోండి. కొంచెమైనా భయం లేకుండా పొగరుగా కడవ పడేసి వచ్చింది" అంది బింకంగా... కోడలికి తాను సరైన శిక్ష విధించినట్లు.

వారం గడిచింది. ఆ రోజు సాయంత్రం నీళ్ల కోసం కడవ తీసుకుని బావి దగ్గరకెళ్లింది దానమ్మ. నీళ్లు ముంచి చంకనెత్తుకోబోతుండగా కడవ జారి కిందపడి పగిలిపోయింది. ఉత్త చేతులతో, తడిసిన బట్టలతో గుమ్మంలోకి అడుగుపెడుతూ, "మన కోడలు పద్మని తీసుకొద్దామండి. కడవ వగలగొడ్తే మహాతప్పేంటి? పోతే పోయింది" అంది మెల్లగా చేతులు నలుముతూ భర్తతో.



ఎవరబ్బా!



హాయ్! పైన ఒక బొమ్మ వుంది చూశారుగా. ఇంతకీ అందులో వుంది ఎవరబ్బా!! మీరైతే ఇట్టే చెప్పేస్తారని అడుగుతున్నాం. చెప్పండి చెప్పండి. 'భలేవారండీ మీరు. అది కూడా తెలీదా? బాతు కదా. తన ముక్కును స్టయిల్‌గా తెరచి 'నన్ను కూడా గుర్తించలేదా' అని మిమ్మల్ని వెక్కిరిస్తోంది' అంటున్నారు కొందరు నేస్తాలు. కానీ చిన్నారులూ... నాకు మాత్రం మరోలా కనిపిస్తోందే. 'అవ్వ! మీకు కళ్లజోడు చాలా అవసరమండీ' అంటున్నారు ఇంకొందరు మిత్రులు. సరే. మేం కళ్లజోడు పెట్టుకునే చూసి చెప్తున్నామంటే మీరు నమ్మరుగాని. పుస్తకాన్ని బాతు కన్నువైపు తిప్పి చూడండి. ఏం కనిపించింది? 'నిజమేనండీ... కుందేలు పిల్ల తన చెవులను నిటారుగా పెట్టి చూస్తోంది' అంటున్నారు. మరి చూశారా. మన కళ్లు మనల్నే మోసం చేస్తున్నాయి. బొమ్మను ఆర్టిస్టు అంకుల్ అలా వేశారు మరి. మీరూ ఇలా వేయడానికి ప్రయత్నించొచ్చుగా. ఎంచక్కా అందరూ అభినందిస్తారు! కొందరు నేస్తాలు 'చూద్దాం' అంటున్నారు గొప్పగా. సరే వచ్చే వారం మరో బొమ్మతో మీ ముందుకు వస్తాం. అందాకా బైబై.

రాకుమారికి రంగులు వేస్తారా!

చిన్నారి చిత్రకారులు

అల్లి నాగేశ్వరరావు,
బంగారమ్మగుడివీధి,
పెద్దాపురం.



ఒ.అక్షయ్‌కుమార్, 3వ తరగతి,
న్యూ లిల్లీ మోడల్ హైస్కూల్,
అల్లాగూడ, హైదరాబాదు.

డి.మణిప్రియ, 7వ తరగతి,
న్యూ లిల్లీ మోడల్ హైస్కూల్,
అల్లాగూడ, హైదరాబాదు.

ఎ.శ్రీరామ్,
8వ తరగతి,
ఆంధ్రాపబ్లిక్‌స్కూల్,
హరిపాలెం, విశాఖ.

క్విజ్-95

1. క్షయ క్రిములు వుండే ప్రదేశము?
   ఎ. ఊపిరితిత్తులు బి. గుండె
2. భారతదేశపు సుప్రీంకోర్టు ఎక్కడ వుంది?
   ఎ. ఢిల్లీ బి. లక్నో
3. నారింజ మొదట ఏ దేశం నుంచి వచ్చింది?
   ఎ.చైనా బి. కెనడా
4. టీకాలను మొట్టమొదట ప్రవేశపెట్టినది ఎవరు?
   ఎ. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ బి. ఎడ్వర్డ్ జెన్నర్
5. అత్యధిక జనాభాగల దేశం ఏది?
   ఎ. భారతదేశం బి. చైనా
6. ప్రపంచంలోకెల్లా అతిపెద్ద గుడ్లు పెట్టే పక్షి ఏది?
   ఎ. నెమలి బి. నిప్పుకోడి
7. కంప్యూటర్‌ను కనుగొన్నదెవరు?
   ఎ.చార్లెస్ బాబేజ్ బి. చార్లెస్ డికెన్స్
8. మానవునిలో వుండే అతి పెద్ద ఎముక?
   ఎ. తొడ ఎముక
   బి. మోచేతి ఎముక
9. 'గోదాన్' రచయిత ఎవరు?
   ఎ.ప్రేమ్‌చంద్
   బి. పరమహంస
10. ఈ చారిత్రక కట్టడం పేరేమిటి?
    ఎ.ఎర్రకోట
    బి.చార్మినార్

క్విజ్ 94 కు జవాబులు

1. గ్రీనిచ్ రేఖాంశము 2. నవరత్నాలు 3. 'సి' విటమిన్ 4. 2 5. అలహాబాద్ 6. షాజహాన్ 7. చార్లెస్ డికెన్స్ 8. లాలాజలం 9.ఓడలు ఆగే స్థలం 10. బుద్ధదేవ్ భట్టాచార్య

క్విజ్ 93కు సరైన సమాధానాలు రాసిన వారు :

పెంటకోట అమర్‌జయసింహ, గవరపాలెం, అనకాపల్లి. **టి.అనీష,** 9వ తరగతి, తెనాలి. **పడాల అనిల్‌కుమార్,** 8 వ తరగతి, మల్లిఖార్జునకాలనీ, రాజాం. **పడాల శ్రీలత,** 8వ తరగతి, రాజాం. **పడాల మల్లిఖార్జునావు,** 7వ తరగతి,రాజాం. **పి.పద్మ, ఎమ్.కరుణ** 9వ తరగతి, లక్ష్మీనగర్, మెదక్.

కలం స్నేహం

పేరు:కె.అజయ్,
వయసు : 11 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు : కూచిపూడి, భరతనాట్యం, జానపదం, సినిమా డ్యాన్స్ చేయడం, క్రికెట్ ఆడడం, కథలు చదవడం.
పూర్తి చిరునామా:శాంతి టాలెంట్ హైస్కూలు, వత్తికొండ, కర్నూలు-518380.

పేరు: కె.రాజేష్,
వయసు : 14 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు : టీవీ చూడడం, క్రికెట్ ఆడడం.
పూర్తి చిరునామా : కె.రాజేష్, సన్నాఫ్ కె.సిమోను, పొట్టిపాడు, ఉంగుటూరు, కృష్ణా-521286.

మీకూ 'కలం స్నేహం' చేయాలని వుందా...!

అయితే వెంటనే ఓ కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, హాబీలు, అడ్రస్ రాసి మాకు పోస్టు చేయండి. మీ ఫొటో కూడా అతికించండి. మా చిరునామా: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్.

హిరణ్యకుడి కథ

బ్రాహ్మణి చేసిన పనికి కారణం వున్నట్టే ఎలుక ఇంత ధైర్యంగా వుండడానికీ కారణం వుండే వుంటుందని చెప్తాడు వీణాకర్ణుడు.

దాంతో 'అవును. నువ్వు చెప్పింది నిజమే. ఆ ఎలుక ఇక్కడే పెద్ద కన్నం చేసుకుని చాలా సంవత్సరాలుగా నివసిస్తోంది. మనం దాన్ని తవ్వి చూస్తే విషయం తెలుస్తుంది' అన్నాడు చూడాకర్ణుడు.

'ఈ పని ఎప్పుడో చేసి వుండాల్సింది. ఇప్పటికైనా మించి పోయినదేమీ లేదు. రెండు గునపాలు తీసుకురా!' అన్నాడు వీణాకర్ణుడు.

ఇద్దరు మిత్రులూ కలిసి మేం వుంటున్న కన్నం దగ్గర తవ్వసాగారు. వారికి భయపడి మిగిలిన ఎలుకలన్నీ పారిపోయాయి. నేను కూడా వారికి కనిపించకుండా ఓ మూల దాక్కుని చూడసాగాను. వారు ఆ కన్నం తవ్వి మేం దాచిపెట్టుకుంటున్న సంపదంతా దోచుకున్నారు. అప్పుడు చూడాకర్ణుడు మిత్రుడివైపు చూసి 'సంపద అంతా పోగొట్టుకొని ఆ ఎలుక పేదదైపోయింది' అంటూ ఎగతాళిగా నవ్వాడు.

'నిజమే! పేదకు ఎప్పుడూ దుఃఖమే కదా. దుఃఖం వల్ల బుర్ర పనిచేయదు. దానివలన పనులూ ఆగిపోతాయి' అన్నాడు వీణాకర్ణుడు.



అప్పుడు నేను 'అడుక్కుతినడం, దొంగతనం చేయడం నీచమైన పనులు. అందుకని అడవికిపోయి జీవించడం మేలు' అనుకుంటుండగా చూడాకర్ణుడు నన్ను చూశాడు. 'ఓసి దొంగ మొహమా! ఇంకా ఇక్కడే తగలడ్డావా? నీ పని చెప్తానుండు' అని అరుస్తూ చేతిలో వున్న గునపాన్ని గురిచూసి నామీదకు విసిరేశాడు. ఆ దెబ్బకు ప్రాణం పోవలసినదే. కాని ఎలాగో తప్పించుకున్నాను.

ఇహ ఆ సంఘటన తర్వాత నాకు అక్కడ వుండ బుద్ధి కాలేదు. గౌరవం పోయి, అవమానం పొందినచోట వుండకూడదని పెద్దలన్నారు. పట్టణంలో వుండి, పాట్లు పడేకంటే - ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పట్టణాల్లో జీవించేకంటే అడవిలో కాయలూ, పళ్లూ తిని ఇన్ని నీళ్లు తాగితే మంచిది. రాతిలో కప్పకు కూడా ఆహారం లభించేటప్పుడు నేను మాత్రం బతకలేనా? అనుకుని ఈ అడవికి వచ్చి నివసిస్తున్నాను' అంటూ హిరణ్యకుడు కథ ముగించాడు.

నాలుగు రెక్కల రాతి ఈగ

నిజమైన ఈగలకు రెండే రెక్కలుంటాయి. కానీ స్టోన్ ఫ్లై అనే ఈగకి రెండు జతల పెద్ద రెక్కలుంటాయి. దాదాపు ఆరున్నర సెంటీమీటర్ల పొడవు పెరిగే ఈ ఈగలు నీటి ప్రవాహాల తీరాల్లో వుంటాయి. నీటిలో పెరిగే మొక్కలు, చిన్న జంతువులను ఇవి ఆహారంగా తీసుకుంటాయి. ఇవి ప్లికాప్టెరా జాతికి చెందినవి. ఇవి రాళ్ల కింద జీవిస్తాయి. అందు వల్ల వీటిని 'స్టోన్ ఫ్లై' అని పిలుస్తారు.





చేతబడి - చేదు నిజం

యాసలపు సూర్యారావు

పట్టాభిరామయ్య చాలా సంవత్సరాల తర్వాత విజయనగరంలో వున్న తన బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇంటిలో అడుగుపెట్టగానే పట్టాభి బంధువు ఆయన్ను చూసి చాలా ఆనందపడ్డాడు. పట్టాభి కుశల ప్రశ్నలు వేశాడు. వెంటనే ఇంటి యజమాని కాస్త బాధగానే "ఏం బాగులేరా! ఈ మధ్య మా అబ్బాయికి ఒంట్లో బాగుండటంలేదు" అన్నాడు. వెంటనే పట్టాభి "ఏం, ఏమయింది. అసలు జబ్బేమిటి" అని ప్రశ్నించాడు ఆత్రుతగా.

"జబ్బంటూ పైకి ఏమీ కనిపించడం లేదు. అప్పుడప్పుడు జ్వరం రావటం, నిద్దట్లో భయంకరమయిన కలలు, కాళ్లు పీకుడు, విపరీతమయిన నీరసం. ఆకలి లేదు. మనిషి సన్నగా అయిపోయాడు. ఇరుగు-పొరుగు వారంతా వీడికి చేతబడి జరిగింది. వెంటనే భూతవైద్యుని దగ్గరకు తీసుకెళితే గాని వీడికి తగ్గదంటున్నారు. ఎందుకైనా మంచిదని తెలుసున్న కాంపౌండర్ దగ్గరకు తీసుకెళుతున్నా అయినా గుణం కనిపించడం లేదు" అన్నాడు బాధగా.

"అలాగా పద చూద్దాం ఎక్కడ వాడు" అన్నాడు పట్టాభి.

"అదిగో పక్క గదిలో నిద్రపోతున్నాడు రా చూద్దువుగాని అన్నాడు" చుట్టం. ఇద్దరూ వెళ్లి కుర్రాణ్ణి చూసి వచ్చారు. పట్టాభి కుర్రాణ్ణి కొన్ని ప్రశ్నలు వేశాడు. తండ్రి చెప్పిన విషయాలనే కుర్రాడు చెప్పాడు. పట్టాభికి కేసు అర్థమయింది.

"ఇప్పుడు ఏం చేయాలనుకుంటున్నావు" అనడిగాడు పట్టాభి.

"ఎవరైనా మంచి భూతవైద్యుని దగ్గరకు తీసుకెళితే బాగుంటుందని అందరూ అంటున్నారు. ఒక్కగానొక్క కొడుకు. చూస్తూ అశ్రద్ధ చేస్తామా... డబ్బులైతే అవుతాయి. మంచి భూతవైద్యుడి దగ్గరకే తీసుకెళదాం అన్నాడు చుట్టం.

"అలాగైతే మా ఊర్లో నాకు తెలిసిన మంచి భూతవైద్యుడు వున్నాడు. నీకు ఇష్టమయితే తీసుకువస్తాను" అన్నాడు పట్టాభి.

"అయితే ఆలస్యం దేనికీ వెంటనే తీసుకురా. అంత కంటేనా" అన్నాడు చుట్టం.

పట్టాభి వెంటనే తిరుగు ప్రయాణం కట్టి మరుసటి రోజు తనకు తెలిసిన భూతవైద్యుడు రామలింగాన్ని తీసుకుని వెళ్లాడు. వెళ్లేటప్పుడు తమతో అవసరమైన పూజాసామగ్రి కూడా తీసుకువెళ్లాడు.

పట్టాభి తన బంధువుకు భూతవైద్యుడు రామలింగాన్ని పరిచయం చేశాడు. ఈయన ఎలాంటి భయంకర పిశాచాన్నైనా ఇట్టే పొగొట్టగలడని చెప్పాడు.

"రాత్రి పదిగంటలకు ఒక గదిని శుభ్రంగా కడిగి, ఒక దుర్గాదేవి ఫోటోను, పసుపు, కుంకుమ, సాంబ్రాణి, గుగ్గిలం, అగరువత్తులు అక్కడ పెట్టండి. అబ్బాయికి తల స్నానం చేయించండి. కొబ్బరికాయ, నిమ్మకాయలను మేము మీ అబ్బాయి పేరు మీద పూజచేసి తెచ్చాం" అన్నాడు.

"ఆc సరే. పట్టాభి గారు, నేను అలా బయటకు వెళ్లి వస్తాము. ఒక్కసారి మీ అబ్బాయిని చూపించండి" అన్నాడు భూతవైద్యుడు. వెంటనే అబ్బాయిని పిలిచి చూపించాడు. అబ్బాయిని భూతవైద్యుడు ఆపాదమస్తకం చూసి "నీకేం ఫర్వాలేదు ఈ రోజుతో నీకు పట్టిన పిశాచం వదిలిపోతుంది'' అన్నాడు చిరుమందహాసంతో.

"సరే మేము అలా బయటకు వెళ్లి వస్తాం అన్నీ సిద్ధం చేసి వుంచండి" అని చెప్పి రామలింగం, పట్టాభి బజారుకెళ్లారు.

సరిగ్గా పది గంటలకు భూతవైద్యుడు నుదుట సింధూరం బొట్టు, మెడలో పూసల దండలు, చేతుల దండలకు విభూది నామాలు, కాషాయ పంచె ధరించాడు. పూలు, కుంకుమ పెట్టి తాను తెచ్చిన కొబ్బరికాయ, నిమ్మకాయలను పూజలో పెట్టి, జబ్బుపడ్డ కుర్రాడి నుదుటన కుంకుమ బొట్టుపెట్టాడు. దేవీస్తోత్రాన్ని చదివి ఆం ఫట్, హీం ఫట్ అని బిగ్గరగా అరిచాడు. గుగ్గిలం భగ్గున పొగతో కూడిన మంట వచ్చింది. జబ్బుపడ్డ కుర్రాడ్ని సాంబ్రాణి తీసి నిప్పులపై చల్లమన్నాడు. కుర్రాడు చల్లాడు, "కొబ్బరికాయను కొడుతున్నాను ఇటు చూడండి" అని అందరికీ చూపించాడు, కొబ్బరికాయలో నుండి పూలు రాలాయి. అబ్బాయి, అతని తండ్రి, తల్లి, బంధువులు, అక్కడ చూస్తున్న వారంతా ఆశ్చర్యపోయారు. అలాగే రెండు నిమ్మకాయలను తీసి దేవత చుట్టూ, కుర్రాడి చుట్టూ తిప్పి ఇదిగో ఇటు చూడండి అని ఆ నిమ్మకాయలను కోశాడు. నిమ్మకాయల నుండి ఎర్రగా రక్తం కారింది. అది చూసి జబ్బుపడ్డ కుర్రాడికి రోగం సగం నయమయింది అన్నాడు. నిమ్మకాయ నుండి రక్తం కారడమేమిటని అక్కడి వారంతా ఆశ్చర్యపోయారు. వెంటనే భూతవైద్యుడు మళ్లీ గుగ్గిలాన్ని తీసి నిప్పులపై చల్లి గట్టిగా దేవీ రా ఈ యువకునికి పట్టిన పిశాచాన్ని వదలించి ఇతనికి చేతబడి చేసిన వాడి పనిబట్టు" అన్నాడు బిగ్గరగా.

అక్కడున్న వారి వంక ఒక్కసారి చూసి "మీ వాడికి నిమ్మకాయల్లో సూదులు గుచ్చి వాటిని శ్మశానంలో పాతిపెట్టారు. ఇక మా పూజా కార్యక్రమం అయిపోయింది. ఇప్పుడు ఆ నిమ్మకాయల్ని తీసివేయాలి. మేము ఆ పని పూర్తి చేస్తాం. ధైర్యమున్న వాళ్లు మాకూడా రావచ్చు లేదా ఇక్కడే వుండిపోండి" అన్నాడు భూతవైద్యుడు.

"మేము రాము మీరు వెళ్లండి" అన్నాడు పట్టాభి బంధువు. పట్టాభి, భూతవైద్యుడు వెళ్లి శ్మశానాల్లో పెట్టిన నిమ్మకాయల్ని తీసుకువచ్చారు. సూదులు గుచ్చి ఉన్న నిమ్మకాయల్ని వారికి చూపించారు. "మీరు వెంటనే మేల్కొన్నారు లేకపోతే చాలా ప్రమాదం జరిగేది" అన్నాడు భూతవైద్యుడు. "ఇదిగో ఈ విభూదిని వారం రోజులు మీవాడికి భోజనం చేసిన తర్వాత రెండు స్పూన్లు నీళ్లలో కలిపి ఇవ్వండి. మీ వాడికి పట్టిన పీడపూర్తిగా వదిలినట్లే" అన్నాడు భూతవైద్యుడు. ఆ మాటలకు పట్టాభి చుట్టానికి పరమానందమయింది.

పట్టాభిని పక్కకు పిలిచి భూతవైద్యుడికి ఎంత ఇవ్వమంటావు అని అడిగాడు. దానికి పట్టాభి "ఆయన ఇతరుల దగ్గర చాలా తీసుకుంటాడు. మనకు తెలుసున్నవాడే కాబట్టి నువ్వు ఐదు వందలు తర్వాత మా ఇంటికి తెచ్చి ఇవ్వు" అన్నాడు.

వారం గడిచిందో లేదో ఒకరోజు చుట్టం పట్టాభి ఇంటి ముందు వాలాడు. పట్టాభి చుట్టాన్ని ఆప్యాయంగా పలకరించాడు. "ఏంటీ మీ వాడి ఆరోగ్యం ఎలాగుంది " అని అడిగాడు. "చాలా బాగా చేశాడురా భూతవైద్యం. వెంటనే నయమంది. ఇప్పుడు బాగానే వున్నాడు నీ దయ వల్ల" అన్నాడు ఆనందంగా.

ఇవిగో డబ్బులు. భూతవైద్యుడికి ఇవ్వాలి కదా అన్నాడు. "వద్దండి, అది మీ దగ్గరే వుంచండి" అన్నాడు పట్టాభి. "నిజానికి ఆయన భూతవైద్యుడు కాదు. మీ అబ్బాయికి ఎవరూ చేతబడి చేయలేదు. అదంతా మీ మూఢనమ్మకం. అది గ్రహించిన నేను, ఆయన కలిసి అలా నటించాము అన్నాడు.

అయితే మరి కొబ్బరికాయలో పువ్వులు, నిమ్మకాయల్లో రక్తం అన్నాడు ఆశ్చర్యంగా. " మేము ఇక్కడ కొబ్బరికాయలో వెనుకనున్న పీచుతీసి రంధ్రం పెట్టి పువ్వులు, రంగునీళ్లు నింపాం. తర్వాత పీచును అతికించాం. నిమ్మకాయల్లోకి సిరంజీతో ఎర్రని రంగును ఎక్కించాం అంతే. మీ వాడికి, మీకు వాటి మీద నమ్మకం వుంది. కాబట్టి ఆ నమ్మకం ద్వారానే మీలో ఉన్నది మూఢనమ్మకమని నిరూపించాం. మీ వాడికి నిజానికి అజీర్తి రోగం. అన్నం అరగకపోతే ఆకలి వేయదు. ఆకలివేయక అన్నం తినకపోతే నీరసం రావటం ఖాయం. నీరసం వచ్చాక కాళ్లు పీకటం, భయంకరమయిన కలలు రావటం ఎవరికైనా సహజం. అందుకే అన్నం తినగానే రెండు చెంచాల విభూదిని నీళ్లలో కలిపి తాగమన్నది. అదిపూర్తిగా విభూది కాదు. డయాజీన్ మాత్రలను పొడర్‌గా చేసి విభూదిలో కలిపి ఇచ్చాం. అది వేసుకున్నాడు కాబట్టి తిరిగి అన్నం తినగలిగాడు. నీరసం తగ్గింది. అంతే తప్ప చేతబడులు, చెడుపులు, చిల్లంగులు అనేవి ఏమీలేవు. అవి ఒట్టి మూఢనమ్మకాలు. మీలాంటి వారి అజ్ఞానాన్ని సొమ్ము చేసుకుని భూతవైద్యులు బతికేస్తున్నారు. అంతే రాభోంచేద్దువు గాని అన్నాడు పట్టాభి. పట్టాభిమాటలతో ఆయనలోని మూఢత్వం పటాపంచలయింది. ✦

అభద్రతా భావం

అంపశయ్య నవీన్



"ఏమిటి సంగతి? అంత పెద్ద బొట్టు పెట్టావ్?"

"గుడికెళ్ళొస్తున్నాలే...."

"గుడికా? నువ్వెప్పుడింత భక్తుడివై పోయావు? దేవుడూ, దయ్యం రెండూ మానవుడు సృష్టించినవే అని చెబుతుండేవాడివిగదా..."

"ఔననుకో...కానీ...."

"యేమిటి కానీ? సూపర్ పవరేదో ఉంది...దాన్ని పూజించాలంటావా యేమిటి?"

"మరీ అంత తేలికగా తీసెయ్యకు. మనకు అర్థం కానివి ఈ ప్రపంచంలో చాలా ఉన్నాయి. చాలా జరుగుతున్నాయి. కాబట్టి మానవాతీతశక్తి యేదో ఉన్నదని నమ్మక తప్పదేమోననిపిస్తుంటుంది."

"మనకు అర్థం కానివి ఈ ప్రపంచంలో చాలా ఉన్నాయంటున్నావు...యేమిటవి?"

"మొన్న నేనో ఊరికెళ్ళొచ్చాను. ఆ ఊళ్ళో మా మేనమామ గారుంటున్నారు. ఆయనకు పక్షవాతం వచ్చి చాలా సీరియస్‌గా ఉందంటే వెళ్ళి చూసొచ్చాను..."

"అయితే...."

"ఆ ఊర్లో ఒకామెకు దేవుడు పూనాడని, ఆమె యేది చెబితే అది జరుగుతున్నదని మావాళ్ళు చెప్పారు. ఆమెను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల్లోంచి చాలామంది జనం వస్తున్నారనీ, మనం కూడా వెళ్దామని మా బావమరిది బలవంతంగా నన్ను ఆమె దగ్గరకు తీసికెళ్ళాడు."

"ఈ దేవుడు పూనడం, జోస్యాలు చెప్పడం, ఆ జోస్యాలు కొన్నిసార్లు నిజం కావడం...కొందరికి వెనకజన్మలు గుర్తురావడం, వెనక జన్మలో నివసించిన ఇళ్ళకూ, ఊర్లకూ తీసికెళ్లడం...ఇవన్నీ పాతవే...ఇది వరకు విన్నవే...అవన్నీ మానసిక జాడ్యాలనీ, మానసిక శాస్త్రవేత్తలు తేల్చేసినవే..."

"ఇవి కొత్తవని నేననడం లేదు. నేను ప్రత్యక్షంగా చూసిన విషయం చెబుతున్నా....ఇది నాకో కొత్త అనుభవం. ఈ అనుభవం కారణంగా నాకిదివరకున్న కొన్ని అభిప్రాయాలు మారాయి"

"యేమిటి నువ్వు ప్రత్యక్షంగా చూసింది...అనుభవించింది?"

"మేం ఆ దేవత పూనినామె దగ్గరకు వెళ్ళాంగదా...ఆమె నన్ను చూడగానే "నువ్వో కాలేజి లెక్చరర్‌వు...ఈ మధ్యనే నీకు నువ్వు కోరుకున్న ఊరికి ట్రాన్స్‌ఫర్ అయింది...అవునా? అంది నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఆమె చెప్పింది నిజమే...ఆమెకీ విషయం ఎలా తెలిసిందంటావు?"

"అది మీ బంధువుల ఊరేకదా. మీ వాళ్ళెవరో చెప్పుంటారు" లేదు ఆ అవకాశం లేదు. నాకు ట్రాన్స్‌ఫరయిన విషయం నేనూరికొచ్చేంతవరకు ఎవ్వరికీ తెలీదు. నేనప్పటికింకా ఎవరికీ చెప్పలేదు..."

"గెస్ చేసి ఉంటుంది. దాన్ని అంత సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందా?"

"ఎలా గెస్ చేస్తుంది? గెస్ చెయ్యడాని క్కూడా ఓ ఆధారం ఉండాలికదా...అసలు నేను లెక్చరర్‌ని అని ఆమె తెలుసుకున్నందుకే ఆశ్చర్యపడ్డాను. ఈ మధ్యనే నీకు నువ్వు కోరుకున్న ప్లేస్‌కే ట్రాన్స్‌ఫర్ అయ్యిందని చెప్పడంతో మరీ ఆశ్చర్యపడ్డాను."

"కొందరు కొందరి ముఖం చూసి వాళ్ళేం చేస్తున్నారో చెప్పగల్గుతారు. ఇంటలిజెంట్ గెస్సింగ్ తప్ప దాంట్లో మరేమీలేదు. ఓసారి మా యింటికో కోయదొర వచ్చాడు. అతడు ముఖం చూసే వాళ్ళ భవిష్యత్ చెప్పేస్తాడట. నన్ను చూడగానే మీరు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. మీపై ఆఫీసర్ మిమ్మల్ని చంపుకు తింటున్నాడు. ఔనా? అన్నాడు. అతడు చెప్పింది నిజమే. ఎలా చెప్పగల్గాడా అని బోల్డు ఆశ్చర్యపడ్డాను. తర్వాత కూడా అతడు నా మనస్తత్వాన్ని గూర్చి చాలా విషయాలు కరెక్టుగానే చెప్పాడు. అయినా నేనతన్ని సీరియస్‌గా తీసుకోలేదు. తెలివిగా ఊహించడం తప్ప దీంట్లో యేమీ లేదనుకున్నాను."

"అట్లా అనుకోవడానికి వీల్లేదు. నీకింకో సంగతి చెప్పలేదు. మాకా దేవతపూనినామె మరో ఆశ్చర్యకరమైన విషయం చెప్పింది. నాతో వచ్చిన నా బావమరిది అంటే నా మేనమామగారి కొడుకు ఆమెనో ప్రశ్న అడిగాడు. "మా నాయగారు బావుంటారా" అని – ఆ ప్రశ్న విని ఆమె కొంచెంసేపు ధ్యానముద్రలోకెళ్ళిపోయింది. రెండు నిమిషాల తర్వాత కళ్ళు తెరచి"రేపు అర్థరాత్రి తర్వాత మీ నాయన ఉండడు" అని చెప్పింది. మేం షాకయిపోయాం. ఆమె ఈ విషయం చెప్పినప్పుడు మా మామగారి పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉంది. ఆయన ఇంకా కొంత బతుకుతాడనే అనుకున్నాం. ఈమేమో రేపు అర్థరాత్రి తర్వాత ఉండడని చెప్పింది. యేమిటిది? అనుకున్నాం. ఇంటికొచ్చి చూస్తే మామగారు బాగానే ఉన్నాడు. అందరితోనూ సరదాగా మాట్లాడుతూ ఉల్లాసంగానే ఉన్నాడు. ఆయనను చూస్తున్న డాక్టర్ కూడా హీఈజ్ అవుటాఫ్ డేంజర్ అని చెప్పాడు. రేపు అర్థరాత్రి తర్వాత మీ నాయనగారుండడు" అని ఈమె చెప్పింది. ఎవరి మాట నిజమౌతుందో చూడాలని మేం గొప్ప టెన్షన్‌తో ఎదురు చూడసాగాం. సరిగ్గా అర్థరాత్రి నిద్రపోతున్న వాడల్లా లేచి నాకెట్లానో అవుతున్నదంటూనే ప్రాణాలు వదిలాడు. దీన్నేమంటావు?"

"అర్థరాత్రి నువ్వు చనిపోతావని దేవత చెప్పిందని అతనికి చెప్పుంటారు. ఆ భయంతోటే అతడు చనిపోయి ఉంటాడు."

"లేదు...లేదు...అలా మేం ఎవరికీ చెప్పలేదు."

"అయితే ఇదీ ఇంటలిజెంట్ గెస్సే అయ్యుంటుంది.'

"మా మామగార్కి పక్షవాతం వచ్చిందన్న విషయమే ఆమెకు తెలీదు. మా నాయనగారు బావుంటారా? అని అడిగినందుకే ఆమె అలా చెప్పడాన్ని బట్టి చూస్తే ఆమెలో మానవాతీత శక్తులేవో ఉన్నట్టు రుజువు కావడం లేదూ?"

"యేమీ రుజువు కావడం లేదు. మా నాయనగారు బావుంటారా? అని మనం ఎప్పుడడుగుతాం...బాగా లేనప్పుడే కదా! మనం అలా అడగ్గానే అతనికేదో సీరియస్ జబ్బు చేసుంటుందని ఆమె గెస్ చేసింది. అతడు బతకడని ఆమెకాక్షణంలో చెప్పాలనిపించి ఉంటుంది చెప్పేసింది. ఆమె మాట నిజం కావడం కేవలం యాదృచ్ఛికంగానే నిజమైంది తప్ప దాంట్లో ఏమీ లేదు."

'ఏమీ లేదంటావా? యేదో ఉందని నాకనిపించింది."

"యేదో ఉందని నీకెందుకనిపించిందంటే యేదో మానవాతీతశక్తి ఉందనుకోవడం నీకిష్టం కాబట్టి. ప్రతి మనిషిలో ఒక అభద్రతాభావం లాంటిది ఉంటుంది. పైన ఎవరో ఉండి మన బాగోగులు చూస్తున్నారనుకోవడం వల్ల మనలోని అభద్రతాభావం కొంత తొలగిపోతుంది. మనిషిలోని ఈ అభద్రతా భావంలోంచే దేవుడు, మతం మొదలైనవన్నీ పుట్టాయి." ✦

ఇది బూతు ఛానెల్...

లక్ష్మి

చెడు చూడకు!
చెడు వినకు!
చెడు మాటాడకు!

– ఇదొక సిద్ధాంతం! ఈ మూడు ప్రక్రియల్లో ఏది జరిగినా మనిషి పతనమవుతాడని చెప్పే ధర్మ సిద్ధాంతమిది!

ఈ సిద్ధాంతాన్ని మూడు కోతుల ద్వారా ప్రచారంలో పెట్టేరు. ఈ పనికి కుక్కల్నో గాడిదల్నో కాకుండా కోతుల్నే ఎందుకు ఎంచుకున్నారని అడిగితే ఏం చెబ్తాం?

కోతి నుంచే మనిషి పుట్టేడని చెబ్తారు గదా! బహుశా ఈ బంధుత్వం కారణంగా కోతుల్ని వాడుకున్నారో ఏమో... వదిలేయండి!

ఈ మూసుకోడాల్తో లోకకళ్యాణం జరిగిపోతుందని 'ఆర్యోక్తి!'

ఏది మంచి ఏది కాదో తెలుస్తే – ఏది చెయవచ్చో ఏది చేయకూడదో తెలుస్తుంది! అంచేత – మంచీ చెడులు తెలుసుకోడం కోసమైనా – చెడు చూడాలి వినాలి మాటాడాలనే థియరీ కూడా అమల్లో వుంది!

సదరు సూత్రాన్ని పట్టుకుని విలాసవంతమైన జీవితానికి నీళ్ళొదిలేసి – భోగి వేమన యోగి వేమనగా అవతారమెత్తేడు. మంచీ చెడుల గురించి – విశ్వదాభిరామ వినురవేమా అంటూ కొన్ని జీవిత సత్యాలు మనిషికి అందించేడు!

ఆ పద్యాలు చదువుకుని బాగుపడొచ్చు కదా అనే వాదం కూడా ఈ నేల మీద బతుకుతోంది!

అందుకు రూలొప్పుకోదని కొందరు విమర్శకులంటున్నారు!

చదువుకుని బాగుపడే మాటే నిజమైతే – భారత భాగవత రామాయణాలు తరతరాలుగా మనిషికి అందుబాటులోనే వున్నాయి. వాటిని మనం చదువుతున్నాం. వింటున్నాం. తెరమీద చూస్తున్నాం కూడా! ఇంతకంటే ఏం కావాలి?

అయినా –

మన దుర్మార్గాలూ మన అవినీతి కార్యక్రమాలు ఆగిపోతున్నాయా? లేదుకదా?

అంచేత –

తప్పుడు పనుల్తో ముక్కు పచ్చడైతేనే గాని – మంచిదారి తొక్కలేమని అనుభవజ్ఞులు అనేకమంది సెలవిస్తున్నారు. అందుకే చెడు చూడమని, వినమని, మాటాడమని చెబుతున్నారు!

ఇప్పుడేమోగాని –

మునుపు ఈ అనుభవజ్ఞుల మాటని 'సెన్సారు' వాళ్ళు బొత్తిగా లక్ష్య పెట్టేవారు కాదుట! వాళ్ళ చేతుల్లో పెట్టిన చిత్రాన్ని చిత్రవధ చేసిగాని సర్టిఫికెట్ ఇచ్చేవారు కాదుట!

ఆనాటి సెన్సారు సభ్యుల్లో ఒకరు –

సత్యహరిశ్చంద్ర సినీమాలో హరిశ్చంద్రుడు తన భార్యని నడివీధిలో నిలబెట్టి వేలం వేస్తున్న ఘట్టాన్ని అనాగరికంగా భావించి కట్ చేయమని కఠినంగా ఆర్డరు వేసేట్ట!

అయ్యా – ఇది కాకమ్మ కథగానీ కట్టుకథ గానీ కాదు. పురాణగాథ. సత్యకాలం బ్రాండు. ఆ కథ ఆ రోజుల్లో అట్లాగే అఘోరించింది. ఇప్పుడు మనం – భార్యని అమ్ముకునే పాయింటు అభ్యంతరకరమని ఆర్డరు వేసినా, ఆ ఘట్టాన్ని కట్ చేసినా కళ్ళుపోతాయని నిర్మాత సదరు సెన్సారు సభ్యుడ్ని భయపెట్టి పని జరిపించుకున్నాట్ట!

అలాగే –

ద్రౌపదికి అయిదుగురు భర్తలేమిటి నాన్‌సెన్స్ అని కళ్ళెర్ర చేసిన సెన్సారు పెద్దమనిషిని కూడా సముదాయించి బుజ్జగించడం కూడా ఆ రోజుల్లోనే జరిగిందని చెప్పుకుంటారు!

దీన్నిబట్టి –

సెన్సారు వాళ్ళు మునుపు ఎంత పకడ్బందీగా వుండేవారో మనం ఊహించుకోవచ్చు!

ఇప్పుడు కాలం మారిపోయింది. సెన్సారు కథ కూడా కాలాన్ని బట్టి – కత్తెరకు పని తగ్గించినట్టున్నారు!

గొడ్డళ్ళతో నరకవలసిన కొన్ని దిక్కుమాలిన సినీమాలకు ఎంతో ఔదార్యంతో ఓ.కె.సర్టిఫికెట్ అనుగ్రహిస్తున్నారు!

అవి సినీమాలు గనక –

నచ్చితే చూస్తాం. చూడటానికి అభ్యంతరమైతే మానేస్తాం! టీవీల్లో వచ్చే బూతు భాగోతం మాటేమిటి?

సాక్షాత్తు మన నట్టింటో తైతక్కలాడే ఈ బూతు పురాణాన్ని ఎవరాపగలరు? ఫేషన్, ట్రెండ్స్, ఎంటీవిల్లాటి బూతు ఛానల్స్ ఇళ్ళను అపవిత్రం చేస్తున్నాయి!

మునుపు – గృహమే కదా స్వర్గసీమ అనుకునే వారు!

ఇప్పుడు – ఇల్లేకదా బూతుసీమ అని పిలుచుకుంటున్నారు!

పెద్దవాళ్ళ పుణ్యమాని – ఇంటో వున్న పిల్లలు సైతం – ఈ బూతు ఛానల్స్ ద్వారా ఎప్పటికప్పుడు బూతు స్వరూపాన్ని తెలుసుకుంటున్నారు!

భాగ్యనగరం లాంటి భారీ నగరాల్లో రెండు గదుల పోర్షను అయిదువేలకి తగ్గకుండా అద్దె పలుకుతోంది! భార్యాభర్త పిల్లామేకా ఆ గదుల్లోనే గుట్టుగా కాలక్షేపం చేయాలి!

అందువల్ల–

భార్యాభర్తల శృంగారానికి అవకాశం తక్కువ. పైగా – పిల్లలు ఎదిగే కొద్దీ తల్లికి బాధ్యతలు పెరుగుతుంటాయి. వాళ్ళకి తాను చేసే చాకిరీ ఎక్కువవుతుంది. తనకి రెస్టు తక్కువవుతుంది!

ఈ పరిస్థితుల్లో ఆమెకి టీవీ చూసే తీరుబాటు ఎక్కడుంటుంది? సంసారపక్షమైన సీరియళ్ళు కొన్ని మాత్రమే చూసి సరిపెట్టుకుంటుంది!

మగమహారాజు మెదడు సాలెగూడులాటిది. అందులో బోలెడు దిక్కుమాలిన కోర్కెలు చిక్కుకుని వుంటాయి. వాటి తాకిడికి తట్టుకోలేడు. అప్పుడతను – ఫేషన్, ట్రెండ్స్, యంటీవీలకు అతుక్కుపోతాడు!

అతని పుణ్యమాని–

పిల్లలు కూడా ఆ బూతు ఛానల్స్ చూసేందుకు అలవాటు పడతారు. వాళ్ళ లేతమనసుల్ని ఆ ఛానల్స్ దెబ్బతీస్తుంటాయి!

వాళ్ళు చదివేది ఎనిమిదో తరగతే కావచ్చు. వాళ్ళ బూతు విజ్ఞానం మాత్రం డిగ్రీ స్థాయిలో వుంటుంది!

ఈ నేపథ్యంలో–

సదరు ఛానల్స్ ప్రభావం వల్ల పిల్లలు తమ చదువు సంధ్యలు తగలేసుకుంటున్నారు. తప్పుడు పనులకు అలవాటు పడుతున్నారు. అటు ఇంటో ఇటు స్కూళ్ళో సమస్యాత్మకంగా తయారవుతున్నారు!

కొండొకచో–

హత్యకు పూనుకుంటున్నారు. ఆత్మహత్య చేసుకుంటున్నారు. దినపత్రికల్లో ఈ సమాచారం చదివినప్పుడు – ఇంటో వున్న టీవీ పెనుభూతం మాదిరి కనిపిస్తోంది! దాన్ని ముక్కలు చేసే పనికి ముహూర్తం కుదిరి చావడం లేదు! ✦

"ఏం సార్. నమస్తే... అంతా బాగేనా?"
"ఆఁఆఁ... అంతాబాగే.. బాగుబాగు...!"
"అంతాబాగేగద?"
"ఓస్... అంతా బహుబాగు... మీరు?"
"అబ్బో... బాగుబాగు.. బాగే!"

అంతా బాగు బాగు..

రుక్మిణి

ఎవరి పెదాలకు వాళ్ళు నవ్వులనతికించుకుంటూ ఎవరి దోవన వాళ్ళు వెళ్ళిపోయారు. నాకంతా అయోమయంగా వుంది. అందులో ఒకాయనకు ఎదిగి వచ్చిన ఇద్దరాడపిల్లలు... పెళ్ళిల్లింకా కాలేదు.. కట్నకానుకలు తేలేక కాలుకాలిన పిల్లిలా కలదిరుగుతున్నాడు. మరో ఇద్దరు మగపిల్లలు.. ఇంజనీరింగోడు వెలిగించాడు... మరోడు ఐ.టి. కంప్యూటరు కంపూచేసి జవిలిగా రోడ్లమీద నిరుద్యోగులుగా తిరుగుతున్నారు. వాళ్ళ చదువులకు వున్నదంతా హారతి కర్పూరమై పూటగడవడం కనాకష్టంగా వుంది.

మరో ఆసామి వరసగా అయిదారేండ్ల నుండి కరువు దెబ్బకూ... కరంటు కట్టుకూ కల్తీలతో కకావికలై... పంటల్లేక... సాగునీరు లేక చతికిల పడ్డాడు. అటు అప్పు కొండలా పెరిగిపోతుండడంతో వున్న భూమి అయినకాడికి అమ్మి పారేద్దామంటే కొనే నాథుడే కరువయ్యాడు. అప్పుల వాళ్ళు... పిల్లల ఆకలి... వురి పెట్టుకుందామా... విషం మింగుదామా అని వారం రోజుల నుండీ తెగగుంజాటన పడిపోతున్నాడు. అయినా ఆ ఇద్దరూ చాలా మధురంగా కుశల ప్రశ్నలేసుకుని అంతా 'తమకు బాగుబాగేనని' గూడలెగరేసి గుట్టుచప్పుడు కాకుండా ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు. (నయం... కవితలు చదవలేదు) అంతా ఇంతా! అసలు మతలబు 'ఏదో' వుంది. కనుక్కోవాలి!

* * *

నేను మేడమెట్లెక్కి, గదిలోకి అడుగు పెట్టి విభ్రాంతికి లోనయ్యాను. అద్వానంగారు పట్టపగ్గాల్లేకుండా వున్నారు. పట్టపగలే ఆ గదిలో కథక్కళి - భరతనాట్యం లాంటివి చేసేస్తున్నారు. "ఆహాఁ.. భారత్ వెలిగిపోతుంది.. తుందీ.. ఓహో భారత్ వె-లి-గి-పోతుం-దీ..!" అని లయబద్ధంగా తాండవం చేస్తుంటే 'ఎక్కడా'? అని నేను గది మారుమూలలన్నీ వెదికి, ఎక్కడా ఏమీ కనిపించక 'వుస్సు' అని నిట్టూర్పుతో కుర్చీలో కూలబడ్డాను.

"ఏమయ్యా... రోజు టీవీ చూస్తున్నావా? భారత్ వెలిగిపోతుందీ... ఇంత గొప్ప విశేష ప్రగతి గత యాభై ఏళ్ళలో లేదంటే లేదు! భరతమాత కాంతి పుంజాలు సర్వ ప్రపంచానికే మార్గ దిశా కిరణాలు... అన్యరాజ్యాలకు ఆగమన మార్గాలు...

నాక్కాస్త వళ్ళు మండింది. "అవునవును... అందుకే మన బడ్జెటూ... నిర్ణయాలు... ముందు బుష్‌గారికి నివేదించాకే... మన ప్రజలకు వెల్లడవుతాయి!"

నా మాటలను పెద్దగా పట్టించుకోకుండా "ఇటు నిర్మాణరంగం... అటు భారీ రోడ్లు... నాలుగు నిమిషాలకు కిలోమీటరు... అదీనాలుగు.. ఆరులైన్ల రోడ్లు... దేశంలోని నాలుగు మెట్రోనగరాలను ఒక్కసారే వందకార్లు పట్టే రోడ్లతో పక్కాగా తిరగొచ్చు.. అద్భుతం! ఢిల్లీ... ముంబై... చెన్నై... ఓహో... ఏం ప్రగతి... ఏం కిరణాలు...

"ఈ నాలుగు నగరాలలోని మురికి వాడల్లోని లక్షల మంది జనం తాగడానికి నీరు.. నిలవనీడా లేక కరిగిపోతున్నారు... చీకట్లోనే మగ్గిపోతున్నారు..." అట్లా అని నేను చాలా చిన్నగొంతుకతో సన్నగా పలికేసరికి అద్వానంగారు నాకేసి గుర్రుగా చూశారు. తర్వాత వచ్చే విపరీతమైన కోపాన్ని దిగమింగుతూ రుసరుసలాడాడు. కాస్తాగి తెప్పరిల్లి గొంతుకాస్త సవరించుకున్నాడు.

"ఫీల్‌గుడ్ ఫాక్టర్ నాయనా! బి ఆప్టిమిస్టిక్ - భారత్ వెలిగిపోతోంది!" అని భీకరంగా అన్నాడు.

"అంటే?" నేను పరమ మూర్ఖంగానే ప్రశ్నించాను.

"మన భారత ప్రజలు మన దేశ ప్రగతిని చూసి పొంగిపోవడం అట్లా వుంచి, ముందు మనమంతా "అంతాబాగానే వుంది" అనే భావనను బాగా వృద్ధి చేసుకోవాలి! మూర్ఖంగా రంధ్రాన్వేషణ విమర్శ పెట్టుకుని బతకడం బావుండదు. అంతా బాగుందీ... బాగుందీ అని అనుకుంటూ వుంటే నిజంగానే అంతా బాగుంటుంది!" అని ఆయాసపడుతూ ఓపిగ్గా సెలవిచ్చారు.

"మరయితే ముందు మీరంతా ముందస్తుగా ఎన్నికలకు ఎందుకు పోతున్నారు? అంతా 'బాగుందీ... చాలా బాగుందీ' అన్న భావన మీలో లేకనే గదా!" నా ఈ ప్రశ్నకు అద్వానంగారు వుక్కిరి బిక్కిరయ్యారు. తర్వాత తేరుకుని "మనం సాధించిన విజయాలను పునాదులుగా చేసుకుని మరిన్ని విజయాలను సాధించడం స్థితప్రజ్ఞుల లక్షణం! గంభీరంగా అన్నాడు.

'అయితే మరి మనం సాధించిన విజయాలేంటో... వూరికే వూదంగొట్టడం తప్పు!" అన్నాను నేను.

ఆయన అసహనంగా తలబాదు కున్నాడు. "అదుగో... అదే వద్దన్నది. యఫ్ జీయఫ్! అంతా బాగుందనే భావన నీకింకా అలవాటు కావడం లేదు. క్రికెట్‌లో ఆస్ట్రేలియాను చిత్తుచిత్తుగా ఓడించగలిగాం! విదేశీ మారక నిల్వలు కోట్లాది రూపాయలు పేరుకు పోతున్నాయి. చెప్పు! ఇంత వెలుగు ఎప్పుడైనా వుందా? అహ్హహ్హా...!"

"క్రికెటు ఒక ఆట! ఓ పదిమంది కలిసి ఆడేది. గెలవడం ఓడడం వల్ల వంద కోట్ల భారతీయులకు వచ్చేదీ... పోయేదీ నిజంగా ఏదీ లేదు. స్టాకు మార్కెటు... విదేశీ అప్పుల మూటలే నికర నిల్వలనుకుంటే ఇబ్బందే కాదు. ప్రమాదం కూడా! రోడ్లు బాగా విస్తరిస్తే సిమెంటు సిండికేటు వెలిగిపోతుంది. బడా కంట్రాక్టర్లకు బంగారం పండుతుంది! ఆ రోడ్డు మీద అసలు నడిచేదెవడు? ఎవడికి ఉపయోగం... ఎవడికి లాభం? అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎవడికి ప్రయాణం వుంటుంది? ఎవరు నిచ్చెనలు మోస్తాడు?"

అద్వానంగారు లపలప నుదురు బాదుకున్నాడు. మనిషి కోపంతో కంపించిపోతున్నాడు. "మూర్ఖుడా! మీలాంటి వారికి అభివృద్ధి కనిపించదు. అవతల సార్క్‌దేశాల మీటింగులో ప్రధానిగారు కవిత్వం చదవలేదని చాలా మంది ప్రధానులు ఎంత బాధపడిపోయారు. భారత్ వెలిగిపోతుంది. పాకిస్తాన్‌లో 'శాంతి' సాధించగలిగారంటే మాటలు కాదాయె! అహహహ్హా..!" గుబురు మీసాల నుండి పెళఫెళ నవ్వాడు.

"శాంతి యుద్ధానికి ముందు వచ్చే ఒక విరామం! రిహార్సిలు! రేపు మీకు ఎన్నికల్లో లబ్ధి చేకూరాలంటే మీరే క్షణంలో యుద్ధాన్ని సృష్టించగలరు. అంతా బోగస్!"

"ఓరి దరిద్రుడా... నీ మైండ్‌సెట్‌కాదు - పుచ్చిపోయింది! నీలాంటి క్షుద్రరంధ్రాన్వేషితో మాట్లాడ్డం వల్ల నా బుర్ర చెడిపోతుంది. కబోదీ... ఫీల్‌గుడ్ కాన్సెప్ట్ వంటబట్టించుకుంటేనే అభివృద్ధి... నేర్చుకో... ఆ!"

ఈ గుడ్‌నెస్‌లో నా బుర్రంతా కకావికలమైపోతుంది. వూదర! అసలు కడుపులో ఆకలి నకనకలాడిపోతుంటే "అంతా బాగానే వుందీ..." అని అనుకోమంటే ఎట్లా సాధ్యం?

"అంటే సార్ ఒక నిరుద్యోగి వుద్యోగం వుందనుకోవాలి. రైతు పంటలెండిపోతున్నా నీళ్ళు బాగా వున్నాయనుకోవాలి. ధరలు ఆకాశంలోకి ఎగిసినా అన్నీ చవకే అనుకోవాలి. అంతేగదా- బాగుంది!"

'ఒరే... అట్లా అనుకోకుంటే అభివృద్ధి లేదు. మీరు బాగుపడరు" అనగా నేను లేచి నిలబడ్డాను. "సార్. మీ మతలబు నాకర్థమైంది! ఎలాంటి సంతోషం లేకున్నా ఎవడికి వాడు చక్కిలిగింతలు పెట్టుకుని నవ్వుకోవాలి. కలలు కనాలి... మరి మీరు వచ్చే ఎన్నికల్లో "అంతాబాగుంది" అనే భానవలో వున్నా అధికారాన్ని ఆర్నెల్లముందే వదులకుని ఓ మూలన కూర్చుని బ్రహ్మాండంగా ఆనందాన్ని పొందవచ్చు! ఆ పని చేస్తే మాకూ-మీకూ చాలా మంచిది గదా! దెన్ వుయ్ ఫీల్ గుడ్ ఫాక్టర్! వుయ్ రూల్ గుడ్‌ఫాక్టర్!" అట్లా దూకుడుగా అనేసి విసవిసా మేడమెట్లు దిగి వీధిలోకి వచ్చేశాను! ✦

మలబద్ధకం - ప్రకృతి చికిత్స

సాధారణంగా మనిషి జీవన విధానంలో వస్తున్న అనేక అవాంఛనీయ ఆహారపు అలవాట్ల వలన ఎక్కువ శాతం మలబద్ధకానికి గురి అవుతున్నారు. మలబద్ధకం అనేది సుమారుగా 80 % మంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య. శరీరంలోని వ్యర్థ పదార్థాలను విసర్జించడానికి మనిషి శరీరంలో సమర్థవంతమైన చక్కటి వ్యవస్థ ఉంది. ఈ వ్యవస్థలోని అసమానతల వలన పెద్ద ప్రేగులలోని కదలికలు సరిగ్గా లేకపోవడం వలన విసర్జక పదార్థం ప్రేగులలోనే నిల్వ ఉండి గట్టి పడటం వలన విసర్జనలో జాప్యం జరగడమే కాకుండా మలం విసర్జన ఎంతో బాధాకరంగా జరుగుతుంది. సహజంగా మనిషి రోజుకి 1 లేదా 2 సార్లు మలం విసర్జించటం జరుగుతుంది. కాని 3 లేదా అంతకంటే ఎక్కువసార్లు విసర్జన క్రియ జరగడం అసహజ క్రియ. ఎక్కువమంది రోజుకి ఒకసారి కూడ మలవిసర్జన చేయకపోవడం లేదా 3 కంటే ఎక్కువసార్లు మలవిసర్జన చేసినప్పటికీ మల పరిమాణం చాలా తక్కువ ఉందని సరిగ్గా విసర్జన క్రియ జరగలేదనే భావనలోనూ ఉంటారు. అసలు మలబద్ధకం ఏర్పడడానికి కారణాలు, దాని లక్షణాలు, నివారణ పద్ధతులు ఏమిటో మనం తెలుసుకుందాం.

డాక్టర్ వి.సత్యానంద్

కారణాలు

మలబద్ధకం అనేది అనేక కారణాలవలన ఏర్పడవచ్చును. జన్మతఃవచ్చే లోపాలవలన, పెద్ద ప్రేగులకు ఏర్పడే గాయంవలన, పేదరికం, వృత్తిపరమైన ఇబ్బందులు, ఇంకా నీరు సరియైన పరిమాణంలో తీసుకోకపోవడం, ఆహారంలో పీచుపదార్థాలు లేకపోవడం, సరియైన ఆహారపదార్థాలు తీసుకోకపోవడం అంటే బేకరీ పదార్థాలు, వేపుడు చేసిన పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన మలబద్ధకం వస్తుంది. అంతే కాకుండా ఇంకా...

1. మల విసర్జనకు సరియైన సమయాన్ని ఎంచుకోకపోవడం.
2. జంతు సంబంధమైన ఆహారపదార్థాలు, అధిక ఉప్పు, చక్కెర, పిండిపదార్థాలు, రసాయనాలు, మందులు ఇవి తీవ్ర మలబద్ధకానికి దారితీస్తాయి.
3. మాంసకృత్తులు ఎక్కువగా తీసుకోవడం, మరీ తక్కువ పరిమాణంలో పిండి పదార్థాలు తీసుకోవడం.
4. పొట్ట కండరాలు, పెద్ద ప్రేగుల కండరాలు బలహీనంగా ఉండటం వలన
5. సాఫీ విరోచనానికి ఉపయోగించే ఆముదం, ఇసాబుగుల్ వంటి వాటిని ఎక్కువగా ఉపయోగించటం వలన.
6. మానసిక ఆందోళన కూడా మలబద్ధకానికి కారణం అవుతుంది.

లక్షణాలు

మల బద్ధకానికి గురి అయిన వ్యక్తి బరువు పెరగటం, త్వరగా అలసిపోవడం, చికాకు గల్గి ఉండటం, కడుపు ఉబ్బరంగా అరుగుదల



లేకపోవడం, నిస్సత్తువగా ఉండటం, తలనొప్పి, తరచూ ఎలర్జీలకు గురికావడం, ఆందోళన కల్గడం, మానసిక ఒత్తిడికి లోనుకావడం, కొన్నిసార్లు అధికంగా ఆకలి వేయటం, నోటి నుంచి దుర్వాసన ఉంటుంది. ఈ లక్షణాలు దీర్ఘకాలంలో కొనసాగితే మూలశంకకు దారితీస్తుంది. అంతేకాకుండా మలబద్ధకంతో బాధపడే యువతలో చర్మానికి సంబంధించి కొన్ని రకాలైన మొటిమలు, దద్దురులు, పొక్కులు, చర్మం పొడిబారడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలిక మలబద్ధకం అనేక రకాలైన వ్యాధులకు పునాది లాంటిది. పెద్దప్రేగులు, మల విసర్జక ద్వారంలో ఏర్పడిన కండరాల బలహీనతల వలన మలవిసర్జనం ఎక్కువకాలం కాకుండా పొడిగించటం వలన పెద్దప్రేగులలో చేరిన వ్యర్థ పదార్థంలోని విష పదార్థాలు తిరిగి శరీరంలోకి గ్రహించటం వలన స్వయంగా శరీరం విషపూరితమవుతుంది. ప్రస్తుత కాలంలో తీసుకొనే ఆహారపు అలవాట్లు జీవన వ్యవస్థను చిన్నాభిన్నం చేయడమే కాకుండా శరీరంలోని మలినాలు విసర్జించే సామర్థ్యాన్ని తగ్గించివేస్తాయి. ప్రతినిత్యం మన శరీరం అనేక రకాలైన విషాలు, కాలుష్యాలతో కలుషితమవుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలు పెద్దప్రేగులలో శుభ్రత సరిగ్గా లేకపోతే మనకు కావలసినటువంటి పోషకాలు సరిగ్గా అందకుండా వృథా అవుతాయి.

కొలన్ థెరపీ ఉపయోగాలు

కొలన్ వలన అనేక ఉపయోగాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వలన శరీర సామర్థ్యం పెరుగుతుంది. ఇది అనేకసార్లు తీసుకోవడం వలన శరీరం త్వరగా ఎంతో సమర్థవంతంగా పనిచేసి చికిత్స గుణం త్వరగా లభిస్తుంది. కొలన్ థెరపీ వలన పెద్దప్రేగులు శుభ్రపడి ఆరోగ్యవంతంగాను శరీరం తేలికపడే అనుభూతి కలుగుతుంది. ఏదిఏమైనప్పటికీ కొలన్ ద్వారా సంవత్సరాల తరబడి నిల్వ ఉన్న మలం విసర్జించబడతాయి. పెద్దప్రేగులు మడతలలో ఉండి గట్టిపడిన మలం నీటి యొక్క పీడనం వలన విసర్జించడానికి తోడ్పడుతుంది. ఈ ప్రక్రియలో వేడినీరు, చల్లనినీరు ఉపయోగిస్తారు. ఇది పెద్దప్రేగుల యొక్క కండరాలలో ఉత్తేజం చెంది కదలికలు క్రమబద్ధీకరించబడి సునాయాసంగా మలవిసర్జనకు తోడ్పడుతుంది. ఈ పూర్తి ప్రక్రియలో ఖనిజ లవణాలు, ఉప్పు, బ్యాక్టీరియాలో ఫ్లోరా, ఎంజైమ్స్ కొంత వరకు విసర్జించబడతాయి. కాని వీటిని కొంత పరిమాణంలో సరియైన ఆహారంతోపాటు ఇవ్వడం ద్వారా సరిచేయడం ఎంతో సులభం.

ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మలబద్ధకం నివారణంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటున్న కొలన్ థెరపీ గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

కొలన్ అనేది (పెద్దప్రేగులు) 5 నుంచి 6 అడుగుల పొడవు ఉండి కండరాలతో నిర్మితమైన గొట్టంలాంటి అవయవం. నీరు, ఖనిజలవణాలు, విటమిన్లు, సూక్ష్మరూపంలో ఉండే పోషకాలు దీని ద్వారా శరీరంలోకి తీసుకొనబడతాయి. అలాగే ఆహార పదార్థాలు తద్వారా తయారయ్యే విషపదార్థాలు ఈ అవయవం గుండా ప్రయాణించి మల విసర్జక ద్వారం గుండా విసర్జించబడుతుంది. పెద్ద ప్రేగులలో శరీరానికి ఉపయోగపడే సూక్ష్మజీవులు వృద్ధి చెందడానికి అనుకూలమైన ప్రదేశం. ఇక్కడ వృద్ధిచెందిన సూక్ష్మజీవులు జీర్ణమైన ఆహార వ్యర్థపదార్థంలోని విషపదార్థాలను తటస్థంగా ఉంచి శరీరానికి హానికలుగకుండా చేసేవి కొన్ని రకాలైతే, హాని చేసే సూక్ష్మజీవులు కొన్ని రకాలు ఉంటాయి.

కొలన్ థెరపీ అంటే...

స్వచ్ఛమైన నీటితో పెద్దప్రేగులను శుభ్రపరిచే విధానాన్నే కొలన్ థెరపీ అంటారు. ఇది ఒక రకంగా చెప్పాలంటే ఒక పెద్ద ఎనిమాలాంటిది. ఈ ప్రక్రియలో కొలన్ తీసుకోనే వ్యక్తి బల్లపై వెల్లకిలా పడుకొనగా కొలన్ హైడ్రో థెరపీ యంత్రంతో పెద్ద ప్రేగులలోనికి నీరు పంపించటం వలన పెద్ద ప్రేగులలో తగినంత పీడనం కలుగుతుంది. ఈ పీడనం ఏవిధమైన నొప్పి ఉండకుండా చూసుకుంటూ తిరిగి నీటిని తీసివేయటం జరుగుతుంది. ఈ ప్రక్రియలో వచ్చే మలినాలు చూడడానికి అనువుగా ఒక గాజుగొట్టం అమర్చి ఉంటుంది. నీరు లోనికి పంపించి వెలుపలకు తీసేవిధానం సుమారుగా 30 నుంచి 45 ని॥లు జరుగుతుంది. ఈ విధంగా చేయటం వలన శరీరంలోని 20 రకాల విషపదార్థాలు, అనవసర వ్యర్థ పదార్థాలు తీసివేయడం ద్వారా శరీరాన్ని కాపాడుకోవచ్చు.

కొలన్ ఇచ్చే విధానం

కొలన్ థెరపీ తీసుకోవడానికి సిద్ధమైన వ్యక్తి సౌకర్యవంతమైన బల్లమీద వెల్లకిలా పడుకోవాలి. కొలన్ ఇవ్వడానికి ఉపయోగించే సన్నటి స్పెకులంను మలవిసర్జక ద్వారం నందు చొప్పించి నీటిని నిదానంగా పెద్ద ప్రేగులలోనికి పంపించడం జరుగుతుంది. పెద్దప్రేగులలోని పీడనం ఉష్ణోగ్రతను అత్యధిక సాంకేతిక నైపుణ్యం గల కొలన్ థెరపీ పరికరం ద్వారా నియంత్రిస్తుంది. అది కొలన్ థెరపీలో శిక్షణ తీసుకున్న వ్యక్తి పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ ప్రక్రియ సుమారుగా 40 నుంచి 50 ని॥లపాటు ఒక గ్యాలన్ స్వచ్ఛమైన నీరు ఉపయోగించి సుమారుగా 5 నుంచి 6 అడుగుల పొడవుఉన్న పెద్ద ప్రేగుల నుంచి గట్టిపడిన మలవిసర్జన వ్యర్థ పదార్థాలను సున్నితంగా మర్దనా చేస్తూ పొట్టను కాపడం పెడుతూ విసర్జక పదార్థాలను విసర్జించేటట్లు పెద్దప్రేగులను ప్రేరేపిస్తారు. సుమారుగా ఇది 3 నుంచి 6 సార్లు అవసరాన్ని బట్టి రోగికి కొలన్ థెరపీ ఇవ్వడం జరుగుతుంది. ఈ చికిత్సా విధానం ఎంతో సులభంగానూ సౌకర్యవంతంగానూ నొప్పి కలుగకుండా చేస్తారు. ఈ ప్రక్రియలో ఉపయోగించే అన్ని పరికరాలు ఉపయోగించే నిపుణులు అత్యున్నత పరిశుభ్రత పాటిస్తూ ఉంటారు.

అవసరంలేని పరిస్థితులు

పెద్దప్రేగులు పూర్తిగా శుభ్రంగా ఉండటం, ఆహారం సమర్థవంతంగా జీర్ణమై శరీరంలోనికి గ్రహించబడటం వంటి పరిస్థితులలో కొలన్ థెరపీ అవసరంలేదు. అంటే అధిక పీచు పదార్థం కల్గిన ఆహార పదార్థాలు, కూరగాయలు, గింజధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు సరియైన క్రమంలో తీసుకోవాలి. అలాగే కనీసం 10 నుంచి 12 గ్లాసుల శుభ్రమైన నీరు ప్రతినిత్యం తీసుకోవాలి. వెన్న, వేపుడు పదార్థాలు, బేకరీ ఫూడ్ ఎక్కువగా తీసుకొనకూడదు. ఆహారాన్ని బాగా నమిలిమింగాలి. ప్రతినిత్యం మనం ఆరోగ్యానికి కొంత సమయాన్ని కేటాయిస్తూ సహజమైన భౌతిక నియమాలను సక్రమంగా పాటించాలి. అలాగే కనీసం సంవత్సరానికి ఒకసారి ప్రకృతి వైద్యంలో 10 నుంచి 15 రోజుల క్రమమైన ఆహార నియమాలతో చికిత్సను పొంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి. చివరిగా ఒక విషయాన్ని మననం చేసుకోవాలి. ఆహార నియమాలు, వ్యాయామం ప్రతినిత్యం చేయటం ఎంతో అవసరం. ఈ చికిత్సా విధానం ప్రస్తుతం దేశంలో కొన్ని ప్రముఖ ప్రకృతి వైద్యనిలయాలలో అందుబాటులో ఉంది. ✦

నివారణ పద్ధతులు

అన్ని వ్యాధులకు మూలకారణం శరీరంలో వ్యర్థ పదార్థాలు నిల్వ ఉండటం తద్వారా శరీరం విషపూరితం కావడానికి ఆస్కారం ఏర్పడి పెద్ద ప్రేగులలోని కణజాలం వాపుకు గురికావడం. ఈ లక్షణాల నుంచి బయట పడటానికి ప్రకృతి వైద్యంలో అనేక పద్ధతులను మన పూర్వీకులు వివరించారు. అందులో కొన్ని విషయాలను తెలుసుకుందాం. ఇందులో ముఖ్యంగా సరియైన పరిమాణంలో ద్రవపదార్థాలు తీసుకోవడం, అధికంగా పీచుపదార్థాలు, పచ్చి కూరగాయలు ఆహారంలో ఉండేటట్లు తీసుకోవడం. ఆహార నియమాలు, వ్యాయామం చేయాలి. క్రమేణ అవసరాన్ని బట్టి ఎనిమా తీసుకోవడం చేయాలి. నిత్యం వ్యాయామం క్రమపద్ధతిలో చేయాలి. రోజులో 1 లేదా 2 సార్లు ఒక కచ్చితమైన సమయంలో మలవిసర్జన చేయడాన్ని అలవర్చుకోవాలి. మానసిక ఒత్తిడి వలన కూడా మలబద్ధకం ఏర్పడే ఆస్కారం ఉంది. కాబట్టి మానసిక ఒత్తిడికి తట్టుకోవడానికి కావలసిన పద్ధతులను అలవర్చుకోవాలి. శరీరంలో చేరిన అనేక వ్యర్థపదార్థాల ఒత్తిడి కాలేయం మీద ప్రభావం చూపుతుంది. అలాంటి సమయంలో ఈ ప్రభావం కిడ్నీలోనికి కూడా సోకి శరీరం విషపూరితం అయ్యి శరీరంలో ఉండే నీటిశాతం కూడా తగ్గిపోతుంది. సాధారణంగా మలబద్ధకాన్ని నివారించడానికి ఉపయోగించే ఎనిమా పెద్ద ప్రేగులలోని చివరిభాగాన్ని మాత్రమే శుభ్రపరచగల్గుతుంది.

ముస్లిం భూపోరాటాల చరిత్ర

వలసపాలన కాలం నాటి చరిత్రకు సంబంధించి పాలకుల రాజకీయ, ఆర్థిక విధానాలపై ప్రతిఘటన రైతాంగ పోరాటాలకీ, తిరుగుబాట్లకు దారితీసింది. ఆంగ్లేయులు శాశ్వత పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టి రెవెన్యూ వ్యవస్థను తమ దోపిడీకి అనుగుణంగా మార్చుకున్నారు. జమిందారులకు భూముల మీద శాశ్వత అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో కంపెనీ పాలకులకు అత్యధిక మొత్తాలను చెల్లించవలసి రావడంతో రైతు నుండి అత్యధిక పంటభాగాన్ని జమిందారులు జప్తు చేసుకోసాగారు. రైతు జీవితం దుర్భరంగా తయారైంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే వాణిజ్య పద్ధతులను ఈస్ట్ఇండియా కంపెనీ అమలు చేయసాగింది. ఈ దుర్భర పరిస్థితుల నుండి పాలకుల పీడన నుండి విముక్తి కోరుతూ కంపెనీ పాలకుల పెత్తనాన్ని వ్యతిరేకిస్తూ తిరుగుబాట్లు ప్రజ్వరిల్లాయి. 1760 నుండి 1800 వరకు బెంగాల్ ప్రాంతంలో జరిగిన భూపోరాటంలో ముస్లిం ఫకీర్లు, నాగా సన్యాసులు కలిసి, విడివిడిగానూ పోరాడారు. అన్ని విధాలా బలవంతులైన కంపెనీ పాలకులు ఈ తిరుగుబాటును నాలుగు దశాబ్దాల తరువాతగానీ అణచివేయలేకపోయారు. ఫకీర్ల తిరుగుబాటు ముగిసిన మూడు దశాబ్దాల తరువాత 'వహాబీ ఉద్యమం' పేరుతో ఇంకో పోరాటం తలెత్తింది. వహాబీల తిరుగుబాటు ఉధృతంగా సాగుతున్న సమయంలోనే 'ఫరాజీల' పోరాటం ఉద్భవించింది. వహాబీలు, ఫరాజీలు కలిసి పోరాడకపోయినా ఫరాజీల పోరాటాలు కూడా బాగా ప్రసిద్ధి చెందాయి. ఈ రెండు తిరుగుబాట్ల మధ్య స్వల్ప తేడాలు వున్నా, బ్రిటీష్ వ్యతిరేకత విషయంలో విభేదం లేకుండా సాగాయి. భారత స్వాతంత్ర్యోదమ్యంలో మలబారు మోప్లాలు అపూర్వ త్యాగాలతో, అసమాన ధైర్యసాహసాలతో బ్రిటీషర్లను ఎదుర్కొని ప్రత్యేకతను నిలుపుకున్నారు. శతాబ్దానికి పైగా సాగిన మోప్లాల పోరాటం, అంతిమంగా ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా ప్రదర్శించిన ఉద్యమ స్ఫూర్తి, సాహసం గుర్తింపు పొందాయి. ఈ పోరాట రీతులకు భిన్నంగా భారతదేశ వాయువ్య సరిహద్దు ప్రాంతాలలో యుద్ధవీరులుగా ప్రసిద్ధి చెందిన పఠాన్ యోధులు 'ఖుదా-యే-ఖిద్మత్‌గార'లుగా అవతరించి గాంధీజీ అనుసరించిన అహింసా పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగించడం విశేషం.

భారత స్వాతంత్రోద్యమం - ముస్లిం ప్రజాపోరాటాలు
రచయిత:సయ్యద్‌నసీర్ అహ్మద్
ఖజానా హౌస్ పబ్లికేషన్స్.
ఉండవల్లి సెంటర్, గుంటూరు.
వెల : రు.50/-, పేజీలు : 162,
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

ఇందులో వివరించిన అయిదు ముస్లిం ప్రజాపోరాటాలు దేశంలోని ఏదో ఒకప్రాంతానికే పరిమితం కావడం వల్ల వాటిని స్థానిక తిరుగుబాట్లు అనే చెప్పుకోవాల్సి వస్తోంది. స్థానిక తిరుగుబాట్లుగానే గుర్తించినా, ముస్లిం భూపోరాటాలు, బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా నడిపిన పోరాటాలకు సంబంధించిన చరిత్రను ఒక దగ్గర క్రోడీకరించి విడిగా ఒక పుస్తకాన్ని రూపొందించడంలో సయ్యద్ నశీర్ అహ్మద్ కృషి ప్రశంసనీయం. ముస్లింలు, ముస్లిం మహిళలు నిర్వహించిన పోరాటాలపై పలు రచనలు చేసిన నశీర్ అహ్మద్ ఈ పుస్తకాన్ని కూడా సులభబోధకంగా రాశారు. చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేయదలిచిన వారు ఆయన రచనలను తప్పక చదవాలి.

- కె.పి.అశోక్ కుమార్

స్వీకారం



నేటి చైనా - సంస్కరణల స్వభావం
రచయిత : ఈదుగంటి నాగేశ్వరరావు
వెల : రు. 15/-,
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు.

మహనీయుల హితోక్తులు
సంకలనం, సంపాదకుడు : పి. రాజేశ్వరరావు
వెల : రు. 25/-,
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు.

దక్షిణకాశి శ్రీకాళహస్తీశ్వరాలయం

కె. సుబ్రమణ్యం రెడ్డి

చిత్తూరు జిల్లా ఆలయాల జిల్లాగా ప్రసిద్ధి చెందింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి దేవాలయం, దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఈ జిల్లాలోనే ఉన్నాయి. కాణిపాకం గణపతి ఆలయం కూడా ఎంతో పేరుపొందింది. ఆలయాలే గాకుండా చిత్తూరు జిల్లా దట్టమైన అడవులకు, పర్యాటక కేంద్రాలకు ఎంతో పేరు పొందింది.

రాహుకేతు క్షేత్రంగా పిలువబడుతూ దక్షిణకాశీగా ప్రఖ్యాతిగాంచిన శైవాలయం శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి నదీతీరాన వెలసింది. ప్రాచీన చరిత్ర గలిగిన శ్రీకాళహస్తీశ్వరాలయం అపురూప కళానైపుణ్యాన్ని తనలో ఇముడ్చుకుంది. ఈ ఆలయాన్ని క్రీ.శ.11-12 శతాబ్దాలలో నిర్మించినట్లు ఆధారాలు చెబుతున్నాయి. తూర్పున కైలాసగిరి కొండలు, పడమర వాహినిగా పయనించే స్వర్ణముఖి నది ఇక్కడి వాతావరణం భక్తులకు, పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుంది. ఒకప్పుడు నూనెదీపం పెట్టడానికి కూడా డబ్బు కరువైన శ్రీకాళహస్తీశ్వరాలయం నేడు కోట్లకు పడగలెత్తింది. భక్తులు, పర్యాటకుల రద్దీ పెరగడంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది. రాహుకేతు క్షేత్రం కావడం వలన సర్పదోష పూజలకు ప్రసిద్ధి చెందింది. ఏటా ఈ పూజలు ద్వారానే 3 కోట్ల వరకు ఆదాయాన్ని అర్జించుతోంది. నిత్యం వి.ఐ.పిల తాకిడితో రద్దీగా ఉంది. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది యాత్రికులు రోజు ఆలయాన్ని సందర్శిస్తారు. యాత్రికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీంతో పాలకమండలి యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నది. ఆలయంలోని శ్రీకాళహస్తీశ్వరునికి, గర్భగుడిలో వెండివాకిళ్ల ఏర్పాటు, ఎయిర్ కండీషన్ సౌకర్యాలు కల్పించారు. ఆలయంలో అమరూవ శిల్పకళానైమణ్యం యాత్రికులను ఆకట్టుకోవడానికి అధునాతన లైటింగ్‌ను ఏర్పాటు చేసారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజ తీర్థం (లోబావి) పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. 70 లక్షల వ్యయంతో తీర్థాన్ని అభివృద్ధి చేస్తున్నారు. అదేవిధంగా కైలాసగిరి కొండల వద్ద ఉన్న వేయిలింగాల కోన కూడా యాత్రీకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఆలయానికి వచ్చిన భక్తులు తప్పనిసరిగా భరద్వాజ తీర్థం, వేయిలింగాల కోనను సందర్శిస్తారు. ఆలయానికి అనుబంధంగా స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పట్టణంలోని ఎ.ఎం. మతత్రారు చెఱువులో నిర్మించారు. ఉత్తమ ఫలితాలును సాధిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల సీట్లకు విపరీతమైన డిమాండు



ఏర్పడింది. శ్రీజ్ఞానప్రసూనాంబ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌ను కూడా ఏర్పాటుచేశారు. ఆలయానికి అనుబంధంగానే ఎం.బి.ఎ, ఎం.సి.ఎ, పి.జి కోర్సులను ప్రవేశపెట్టి డీమ్డ్ యూనివర్శిటీ తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా అనేక ఆలయాలను తీసుకుని అభివృద్ధి పరుస్తోంది. ఆలయంలో జ్ఞానప్రసూనాంబ దేవికి 80 లక్షల వ్యయంతో వజ్రకిరీటాన్ని తయారు చేయిస్తున్నారు.

శ్రీకాళహస్తిలో దర్శనీయ స్థలాలు

పట్టణంలో రాహు-కేతు క్షేత్రంగా వర్ధిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు యాత్రికులకు కనువిందు చేసే దర్శనీయ స్థలాలు ఉన్నాయి. ఆలయం సమీపంలో పురాతనమైన భరద్వాజ తీర్థాన్ని 70 లక్షల రూపాయల వ్యయంతో అంచెలంచెలుగా నందనవనంగా రూపొందించారు. ఈ నందనవనం యాత్రీకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఆలయానికి అనుబంధంగా పట్టణంలోని విజ్ఞానగిరి (కుమారస్వామి తిప్ప) పై సుబ్రమణ్యస్వామి ఆలయం ఉంది. కృత్తికరోజు ఈ ఆలయంలో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఆలయానికి తూర్పున కైలాసగిరి పర్వతాలపై భక్త కన్నప్ప ఆలయం ఉంది. ఈ ఆలయం పురాణ ప్రసిద్ధి చెందింది. ముఖ్య ఆలయాన్ని దర్శించే ఎక్కువమంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. భక్తుల సౌకర్యార్థం భక్త కన్నప్ప కొండకు 20 లక్షలతో కొండ నుంచి మెట్లను ఆధునిక ఆలయానికి ఉత్తరం వైపున ఉండే కొండపై దుర్గమ్మ ఆలయం ఉంది. ఇక్కడికి సమీపంలో వైష్ణవాలయం, శ్రీప్రసన్న వరదరాజుల స్వామి ఆలయం సర్వమత సమానత్వానికి నిదర్శనం. ఆలయానికి దక్షిణాన గల కొండ నడుమ వెలిసిన వేయిలింగాల కోన రమణీయ జలపాతం యాత్రీకులను విశేషంగా ఆకర్షిస్తుంది. భక్తుల సౌకర్యార్థం 20 లక్షల వ్యయంతో కైలాసం హరితాభివృద్ధి పథకం వారు రెండు కొండలపై ప్రాజెక్టు పనులు చేస్తున్నారు.



బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

ఫిబ్రవరి 13 నుండి 25 వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరపడానికి ఆలయ ఇన్‌ఛార్జి ఇ.ఓ బి. రామారావు, పాలకమండలి ఛైర్మన్ కొండుగారి శ్రీరామమూర్తి, పాలకవర్గం ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. 25 లక్షల వ్యయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి విద్యుత్ లైటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, క్యూ లైన్స్ తదితర ఏర్పాట్లపై పాలకమండలి, ఆలయ అధికారులు దృష్టి సారించారు. గతంలో ఎన్నడూ లేనంత విధంగా వైభవంగా జరపడానికి కృషిచేస్తున్నారు. ✦

భరతనాట్య 'పద్మభూషణం'

"మాతృస్వామ్య వ్యవస్థ అమలులో ఉన్నప్పటి నుంచి నేటి వరకూ కూడా స్త్రీల సమస్యలు స్త్రీలవి గానే ఉన్నాయి. స్త్రీ, పురుషులు సమాన అవకాశాలు కలిగి వున్నప్పుడు సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుంది. సమాజం శక్తివంతంగా ఉండాలంటే స్త్రీలు బలవంతులై వుండాలి. వారు బలహీనులైతే సమాజ పురోగతి శూన్యం. కొన్ని చట్టాలు కూడా స్త్రీలను బలహీనులను చేస్తున్నాయి. వాటిని స్త్రీలకు అనువుగా మార్చాల్సిన అవసరం ఉందంటారు నర్తకి 'అలర్మేల్‌వళ్ళి'. మొన్నటి రిపబ్లిక్ పౌరసన్మానాల్లో ఈమె 'పద్మభూషణ్'కు ఎంపికయ్యారు.

ముప్పై ఏళ్ళుగా శాస్త్రీయ నృత్యకారిణిగా ప్రఖ్యాతిగాంచిన అలర్మేల్‌వళ్ళి మద్రాస్‌లోని చెంగల్పట్టు దగ్గర్లోని చూనాంపేట్‌లో ఒక జమిందారుల ఇంట 1959లో పుట్టారు. జమిందారీ కుటుంబం గనుక అమ్మాయికి కొద్దిగా నాట్యం తెలిస్తే చాలనే ఉద్దేశంతో నృత్య శిక్షణకు పంపారు. కానీ నాట్యాన్నే తన సర్వస్వంగా చేసుకున్నారామె. అప్పటికి వాళ్ళింట్లో పూర్తిస్థాయి డాన్సర్లుగా ఎవరూ తయారవలేదు. తంజావూరు జిల్లాలోని మడలూరు గ్రామంలోని చొక్కలింగం పిళ్ళై, సుబ్బరాయపిళ్ళైల వద్ద శిష్యరికం చేశారామె. వీరివద్ద నాట్యరీతులతో బాటు సంగీత లయ జ్ఞానాన్ని కూడా నేర్చుకున్నారు. ఇలా సంగీత, నాట్యాలను ఒకే ఒరలో ఇమడ్చటమనే కష్ట సాధ్యాన్ని సాధించారు వళ్ళి.

అలర్మేల్‌వళ్ళి తన తొలి నాట్య ప్రదర్శనను 9వ ఏట 1968లో చెన్నైలో ఇచ్చారు. ప్రదర్శన రోజున చెన్నైలో భారీ వర్షం కురిసింది. అతిథులంతా వేదిక వద్దకు ముందే చేరుకున్నారు. నృత్య ప్రదర్శన ప్రారంభమయ్యే సరికి హోరున వర్షం ఎవరూ బయటకు వెళ్ళే వీలు లేదు. నృత్యం పూర్తవగానే వళ్ళిపై ప్రశంసల వర్షం కురిసింది.

"నృత్యకారిణికి సంగీత జ్ఞానం ఉంటే పరిపూర్ణ కళావిష్కరణకు ఆస్కారముందనే అలర్మేల్‌వళ్ళి భరతనాట్యంలో నేడు మడలూరు శైలికి పట్టుకొమ్మగా నిలిచారు. భరతనాట్యం ద్వారా సంఘకాలానికి చెందిన సాహిత్యాన్ని వెలికితెచ్చే ప్రయత్నం చేశారామె. ప్రాచీన సాహిత్యంలోని పద్యాలు, పాటలకు భరత నాట్యంలో రూపకాలను రూపొందించారు. తన నృత్య ప్రదర్శనల్లో తేలికైన కోమలమైన కదలికలను, హావభావాలను ప్రదర్శించడం ఈమె నృత్యంలోని విశేషం. ఇప్పటికీ రోజుకి 7 గంటల పాటు సాధన చేస్తారు. 'సరైన ముద్రలు, భంగిమల కోసం ఈ మాత్రం సాధన అవసరం. కష్టమైన భంగిమని రెండువేలసార్లు ప్రాక్టీస్ చేసైనా సరే సాధించాలనేది నా పద్ధతి' అంటారామె.

అలర్మేల్‌వళ్ళి నాట్యకళ కోసం జీవితంలో చాలా వాటిని త్యాగం చేశారు. 40 ఏళ్ళపాటు వివాహానికి దూరంగా వున్నారు. అయితే ఒక దశలో మనిషికి తోడు అవసరం అనే అవగాహన ఏర్పడటంతో మూడేళ్ళ క్రితం దూరదర్శన్‌లో డైరెక్టర్ జనరల్‌గా చేసి రిటైరైన భాస్కర్ ఘోష్‌ను

కొత్త పొద్దు

కాలం కాన్వాసుపై
వర్తమాన వర్ణచిత్రం గీద్దామని
ఆరు రుతువుల అనుభవాలుల్ని
ఆవిష్కరిద్దామని
మట్టిపీఠంపై
మౌని సంకల్పంతో కూర్చున్నా
ఏమిటీ !?
కుంచెనిండా చలిచీమల
చిట్లిపోయిన కనుగుడ్లే
వాటి జీవాణువుల్ని పీల్చి
తెగబలిసిన రంగురంగుల బొద్దింకలే
ఎప్పటిలాగే
ఐదేళ్లకోసారి మోసపోయిన శోకముఖాలే.
నవ్వులులేవు నగుమోములూ లేవు
నమలడానికి దంతాలనడుమ ధాన్యపు
గింజాలేదు.
వంచనలని బంధించే వలలూలేవు

ఏడాది పొద్దుల పద్దుల చిట్టావిప్పితే
కాలం కన్వాసుమీద
రంకు రాజకీయాల కంపువాసనే
బొంకు వాగ్దానాల బురద గుంటలే
కన్ను ఏడుస్తున్నది
కుంచె తుడుస్తున్నది.
వర్తమాన బతుకుబండి
మలేరియా రోగిలా వణుకుతున్నది.
అయినా!
బతకడం అనివార్యంగా మలుచుకున్నవాణ్ణి
రాబోయే కొత్త పొద్దును
మెల్లగా మడమ మోపుమని చెప్తున్నా
గుండె గదుల్లో రగులుతున్న
సప్తవర్ణాలతో
కొత్తలోకపు చిత్రాన్ని గీస్తున్నా

- డా॥ ఉదారి నారాయణ

అలర్మేల్‌వళ్లి

వివాహమాడారు.

నాట్యం ద్వారా అవధులు దాటిన ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకుల్ని తన్మయుల్ని చేసిన ఘనత అలర్మేల్‌వళ్లికే దక్కింది. భరత నాట్యంలోనే కాదు ఒడిస్సీలో కూడా ఘనమైన పేరు పొందారు. 1984లో 'దీపాక్షిక' అనే సంస్థను నెలకొల్పి విద్యార్థుల కోసం నృత్య రూపాలను రూపొందించి దేశవిదేశాల్లో ప్రదర్శించారు. నాట్యకళపై సెమినార్లు, ప్రసంగాలు, వర్క్‌షాప్‌లను నిర్వహించారు. పలు డాన్స్ డాక్యుమెంటులు తయారు చేశారామె. మన దేశంలోని స్ప్రెక్‌మాకేలో, వియన్నాలోని ది ఇంటర్నేషనల్ సోమర్టన్ జోవచెన్‌లో, మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో నాట్య విభాగంలో పని చేశారు.

దేశంలోనే గాక రష్యా, అమెరికా, యూరప్ మిడ్‌ఈస్ట్, సౌత్‌ఈస్ట్, ఆసియా, ఆస్ట్రేలియా, జపాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో నాట్య ప్రదర్శనలిచ్చి భారతదేశపు సాంస్కృతిక రాయబారిగా పేరుగాంచారు. ఎన్నో అవార్డులు, లెక్కకు మించిన సన్మానాలు అందుకున్నారు.

తమిళనాడు ప్రభుత్వ 'కలైమామణి' అవార్డు. 1985లో 'నృత్యచూడామణి', 1982-85లో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన నర్తకి హోదా, 1990లో కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ, 1997లో పారిస్‌లో 'గ్రాండ్ మెడైల్లె డిలావిల్లె డిపారిస్' అవార్డు, 1982లో బిబిసి వారు తమ అమ్నిబస్ కార్యక్రమంలో 'ఎ డే ఇన్ ద లైఫ్ ఆఫ్ ఎ డాన్సర్' అనే డాక్యుమెంటరీని వల్లిపై తీసి ప్రసారం చేశారు. 2002లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్నారు.

జీవితాన్ని కళగా చేసుకుని కళను ఊపిరిగా మలుచుకుని దానికోసమే అంకితమైన కళాకారిణి అలర్మేల్‌వళ్లి. చెన్నైలోని స్టెల్లా మేరీస్ కళాశాలలో ఆంగ్లంలో ఏం.ఎ. చేసిన ఆమె ఫిలాసఫీని అధ్యయనం చేశారు. రామకృష్ణ పరమహంస జీవితచరిత్ర, ఆమెకు కంఠపాఠం. ఫెమినిస్ట్‌గా, పర్యావరణ పరిరక్షకురాలిగా మరో పార్శ్వంలో కృషి చేస్తున్నారు. 2000 ఏళ్ళ క్రితం నాటి తమిళ సాహిత్యాన్ని మథించి నాటి కవిత్వాన్ని తన నృత్య రీతుల్లో ఆవిష్కరించే యత్నంలో సఫలీకృతురాలైనారు. ఇలా భిన్నరంగాల్లో తన ప్రతిభా వ్యుత్పత్తులను నిరూపించుకున్న అలర్మేల్‌వల్లి అందరికీ ఆదర్శనీయురాలు.

అన్నట్లు 'వల్లి' అంటే మలయాళంలో 'తీగ' అని అర్థం వస్తుంది. అంటే నృత్యమనే పందిరికి అలవోకగా అల్లుకుపోయిన తీగ 'అలర్మేల్‌వళ్లి'

- హెచ్.రమేష్‌బాబు



అజ్ఞాత వ్యక్తి

అక్షరాలు కూర్చేవేళ
అసంకల్పితంగా ఆమె
సరుకులు నిండాయంటుంది
ఎప్పటిలా కలుక్కుమంటుంది మనసు
సిరా గడ్డకడుతుంది
కాగితం తడిసిపోతుంది బాధతో
కంచంలోని అన్నపు ముద్దలు
పెళ్ళలు పెళ్ళలుగా
దున్నిన దుక్కి మడిని జ్ఞాపకం చేస్తాయి
కంచం గోడకు అంటిన ఆవిరి బిందువులు
రాలిపడిన స్వేదబిందువుల్ని గుర్తు చేస్తాయి
అతను నాకు గుర్తుకొస్తాడు
అన్నంలో గుంట చేసుకుంటాను
పంట చేనులోని బావిలా
ఆమె చారు పోస్తుంది
బావి నిండినట్లుగా ఫీలింగు
అతని పొట్ట నిండినట్లుగా భ్రమ
చారు ఇంకిపోతుంది
ఆమె ముఖం చూస్తాను
మరలా అక్షరాలు జ్ఞాపకం వస్తాయి
అజ్ఞాత వ్యక్తిని అంజలిస్తాయి

- యెన్నం ఉపేందర్

న్యాయసలహాలు

మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద అవకాశం ఉందా?

సార్ మేము మెడికల్ గ్రౌండ్ రిటైర్‌మెంట్ గురించి జి.ఓ. ప్రకారం 5 సంవత్సరాల ముందు అప్లికేషన్స్ పెట్టినాము. అప్లికేషన్ మండల కేంద్రం నుంచి ఫార్వర్డ్ అయ్యింది. నిజామాబాద్‌లో జిల్లా పరిషత్ కార్యాలయం వారు దరఖాస్తును ఫార్వర్డ్ చెయ్యలేదు. ఇప్పుడు 5 సంవత్సరాల సర్వీస్ లేదు అంటున్నారు. ఇది వాళ్ళ తప్పు. మేము చాలా పరేశాన్‌గా వున్నాం. మాకు న్యాయసలహా ఇవ్వగలరు.

- రమేష్, నిజామాబాద్.

సార్, నేను అనగా మద్ది రవీందర్. బి.కామ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. మా నాన్నగారు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. ఆయన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నది. విధులు నిర్వర్తించలేకపోతున్నారు. దీని ప్రకారం మేము మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద అప్లికేషన్ పెట్టుకొన్నాము. ఆఫీసులో కూడా అనుమతి లభించింది. కలెక్టరేట్‌లో సెక్షన్ సిబ్బంది కారణంగా మా అప్లికేషన్ ఆలస్యం అయ్యింది. ఇంతలో ప్రభుత్వం వారు మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద తండ్రి నుంచి కొడుకుకు ఉద్యోగం ఇవ్వడం లేదని ఉత్తర్వులు ఇచ్చారు. మేము ఆ ఉత్తర్వులు రాకముందే అప్లికేషన్‌లు ఇచ్చి వున్నాము. నాకు మెడికల్ ఇన్‌వాలిడేషన్ కింద ఉద్యోగం పొందే అవకాశం ఏమైనా ఉందా? దయచేసి తగిన సలహా ఇవ్వగలరని ఆశిస్తున్నాను.

- మద్ది రవీందర్, భువనగిరి.

హైకోర్టు తీర్పు ప్రకారం మెడికల్ ఇన్‌వాలిడేషన్ పథకం కింద ఉద్యోగుల సంతానానికి ఉద్యోగం ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం. తదుపరి హైకోర్టు తీర్పు అనుసరించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడమైనది. (ఈ ఉత్తర్వుల పూర్తి వివరాలు ప్రజాశక్తి ఆదివారం అనుబంధం 30-11-2003 తేదీ సంచికలో ఇదే శీర్షిక కింద ఇవ్వబడ్డాయి.) ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం హైకోర్టు తీర్పు దరిమిలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన నాటికి ఎవరైనా దరఖాస్తులు ఇచ్చి ఉంటే వారికి కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చే సదుపాయం కల్పించారు. కాబట్టి మీరు ఇచ్చిన దరఖాస్తులు పైన చెప్పిన ఉత్తర్వులకు అనుగుణంగా ఉంటే దానిని తప్పనిసరిగా పరిశీలించి తగు ఉత్తర్వులివ్వాలి. శాఖాపరమైన ఆలస్యానికి మిమ్ములను బాధ్యులను చేయడం సరైంది కాదు. మీ సమస్య శాఖాపరంగా పరిష్కారం కాని పక్షంలో ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాల్సి ఉంటుంది.

మాకు బిసి రిజర్వేషన్ వర్తిస్తుందా?

నేను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలో ఉద్యోగం చేయుచున్నాను. 1983లో గుంటూరులో జాయిన్ అయిన నేను ఆగస్టు 1988లో నిజామాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ అయ్యాను. నాకు ముగ్గురు పిల్లలు. ముగ్గురూ ఇక్కడే ఎల్.కె.జి. నుంచి చదువుకొంటున్నారు. ఈ మధ్య మా అమ్మాయికి ఎమ్.సెట్ ద్వారా మెడిసిన్‌లో కరీంనగర్‌లో సీటు వచ్చింది. 'బి' కేటగిరి సీటు వచ్చింది. మేము తెలగ (కాపు) కులస్థులము. ఇక్కడ మున్నూరు కాపు కులము వున్నది. ఈ కులం బి.సి. కేటగిరీ కిందికి వస్తుంది. మేము చదువురీత్యా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోకి వస్తాము. మాకు కూడా మున్నూరు కాపు బి.సి. రిజర్వేషన్ వర్తిస్తుందా;? వర్తిస్తే మా అమ్మాయికి 50% ఫీజు గవర్నమెంట్ నుంచి అవకాశం ఉంది. దయచేసి నాకు తగిన విధంగా సలహా ఇవ్వగలరు.

- సి. హెచ్. వి. రమణారావు, దుబ్బాక, నిజామాబాద్ జిల్లా.

కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కాపు కులానికి తెలంగాణా ప్రాంతంలో ఉన్న మున్నూరు కాపు కులానికి మధ్య సామాజిక, ఆర్థిక, చారిత్రక వ్యత్యాసం ఎంతో ఉంది. కాబట్టి ఈ రెండుకులాలు ఒకటి కాదు. కోస్తా జిల్లాల్లోని కాపు కులస్థులు తెలంగాణా ప్రాంతంలోని మున్నూరు కాపులుగా ప్రకటించుకోవడాన్ని చట్టం అనుమతించదు. కనుక మీరు వెనుకబడిన తరగతుల లోనికి రారు. మీకు మున్నూరు కాపుల మాదిరిగా బిసి రిజర్వేషన్ వర్తించదు.

ప్రముఖ హోటల్ అయినా దోపిడీ షరా మామూలే!

నాగరాజు అను నేను గత 22 సంవత్సరాలుగా విజయవాడ బీసెంట్ రోడ్డులో గల ప్రముఖ హోటల్‌లో పని చేస్తున్నాను. జీతం సరిగా ఇవ్వడం లేదు. రు.2,909లు జీతం అయితే రెవెన్యూస్టాంపు మీద సంతకం పెట్టించుకుని రు.1750లు మాత్రమే ఇస్తున్నారు. అదనపు డ్యూటీలు చేయించుకుంటున్నారు. మా దగ్గర నుండి రు.2,000 డిపాజిట్ కట్టించుకున్నారు. మరికొంతమంది దగ్గర నుంచి బలవంతంగా రు.5,000 కట్టించుకుంటున్నారు. ఆ డబ్బులు అడిగితే మీరు పని మానేసినప్పుడు ఇస్తామని యాజమాన్యం చెబుతోంది. పి.ఎఫ్.లోన్ పెట్టమని అడిగితే వారు సంతకం పెట్టరని చెబుతున్నారు. అదేంటి అని అడిగితే సర్వీస్ కట్ చేసుకోమని చెబుతున్నారు. అపుడు సంతకం పెడతామని అంటున్నారు. దీనికి మంచి సలహా ఇవ్వగలరని ఆశిస్తున్నాను.

- ఎస్.నాగరాజు, విజయవాడ

విజయవాడలోనే ప్రసిద్ధి చెందిన హోటల్‌లో మీరు పనిచేస్తున్నారు. అటువంటి హోటల్‌లో మీరు పేర్కొన్న పరిస్థితులు ఉండటం శోచనీయం. ఈ సమస్యపై సంబంధిత లేబర్ కార్యాలయంలో మీరు గాని లేదా మీ యూనియన్ ద్వారా గాని ఫిర్యాదు చేయండి. ఇటువంటి విషయాల్లో సంఘటితమైన యూనియన్ పరిష్కారం చూపగలదు. కనుక మీ హోటల్‌లోని కార్మికులు యూనియన్‌లో సభ్యులు కాకపోతే మీరు పనిచేసే ప్రాంతానికి సమీపంలోనే ఉన్న సిఐటియు యూనియన్‌ను సంప్రదించండి. వారు మీకు తగు సలహానిచ్చి సహకరిస్తారు.

- ఎ.సత్యప్రసాద్, హైకోర్టు న్యాయవాది

రుచి

సగ్గుబియ్యం వడలు

కావలసిన వస్తువులు

సగ్గుబియ్యం	:	125 గ్రాములు
జీలకర్ర	:	అర స్పూను
కారం	:	ఒక స్పూను
ఉప్పు	:	తగినంత
బంగాళాదుంప	:	పెద్దది ఒకటి
వేరుశనగ పప్పు	:	250 గ్రాములు

తయారుచేసే విధానం

ఒక గంట ముందుగా సగ్గుబియ్యాన్ని నీళ్ళలో నానబెట్టుకోవాలి. నానిన తరువాత సగ్గుబియ్యం రెట్టింపు అవుతాయి. పచ్చి వేరుశనగ పప్పును మెత్తగా దంచి పిండిని పళ్ళెంలో తీసుకోవాలి. బంగాళా దుంపలను ఉడకపెట్టి పైపొట్టు తీసి దానిని కూడా పిండిలా నలపాలి. తరువాత నానిన సగ్గుబియ్యం, దంచి పెట్టుకున్న వేరుశనగ పిండి, బంగాళాదుంపల పొడి, కారం, ఉప్పు, జీలకర్ర వేసి బాగా కలపాలి. కొంచెం నీళ్ళుపోసి మెత్తగా చేసిన తరువాత ఉండలుగా చేసి, దానిని వడలు మాదిరిగా తట్టి నూనెలో వేసి ఎర్రగా వేగిన తరువాత తింటే బాగుంటాయి.

చికెన్ రోస్ట్

కావలసిన వస్తువులు

కోడి	: ఒకటి
నెయ్యి	: ఒక కప్పు
బంగాళాదుంపలు	: పావుకిలో
ఏలకులు	: ఐదు
లవంగాలు	: ఆరు
దాల్చిన చెక్క	: మూడు ముక్కలు
జీడిపప్పులు	: పది
ఉప్పు	: టేబుల్ స్పూన్
మిరియాలు	: ఇరవై

తయారుచేసే విధానం

మిరియాలు మెత్తగా పొడి కొట్టుకు పెట్టుకోవాలి. దుంపలు చెక్కు తీసి ఆరు లేక నాలుగు ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. కోడి పట్టేంత వెడల్పాటి కళాయి పాత్ర పొయ్యి మీద పెట్టి నెయ్యి పోసి మరిగాక పైన చెప్పిన దినుసులన్నీ దుంపలు కాక మిగతావి వేసి వేగాక కోడిని ఈ పాత్రలో పెట్టి అయిదు లేక పది నిముషాలకొకసారి ఒక్కోపక్కకు తిప్పుతూ కోడిని అన్ని వైపులా ఎర్రగా వేగనివ్వాలి. అన్ని వైపులా వేగాక మూడు గ్లాసుల నీళ్ళుపోసి ఉప్పు వెయ్యాలి. సగం ఉడికిన తరువాత దుంప ముక్కలు వేసి దుంపలు ఉడికే సరికి గ్లాసు గ్రేవీ ఉండేటట్లు చేసుకొని తక్కువయితే ఇంకో పావు గ్లాసు నీరుపోసి, ఇంకో పొంగు రానిచ్చి మిరియాల పొడి చల్లి దించేయాలి. తరువాత దీనిని ముక్కలు చేసుకొని తినాలి.

– లక్ష్మి, మిర్యాలగూడ

శుభవార్త



ఎన్నికల

ప్రింటింగ్ ప్రచార సామాగ్రి కొరకు చూస్తున్నారా ?

తెలుగుదేశం   కాంగ్రెస్

టి.ఆర్.ఎస్.   బి.జె.పి.

సి.పి.ఐ.   సి.పి.ఐ.(యం)

పోస్టర్ నుండి పోల్ స్లిప్స్ వరకూ అన్ని రకముల
ప్రింటింగ్ ప్రచార సామాగ్రి ఒకే చోట లభించును.

ప్రజాశక్తి

డైలీ ప్రింటింగ్ ప్రెస్

గత 20 సం॥లుగా ప్రింటింగ్ రంగంలో ప్రముఖ స్థానం సాధించిన "ప్రజాశక్తి" డైలీ ప్రింటింగ్ ప్రెస్" ప్రచార ప్రింటింగ్ సామాగ్రి సప్లై చేయుటకు మీ ముందుకు వస్తున్నది.

ప్రతి మండలంలో ప్రతినిధి గల ఏకైక ప్రింటింగ్ ప్రెస్ - ప్రజాశక్తి. ఆర్డర్స్ తీసుకోవడం నుండి ప్రింటింగ్ మెటీరియల్ మీ ముంగిట చేర్చే వరకూ మా ప్రతినిధిది పూర్తి బాధ్యత. దూర ప్రయాణాల బాధలేదు. దళారీల సమస్య లేదు. డిజైనింగ్ కోసం, ఫిల్ముల కోసం, ప్రెస్‌ల కోసం వెదుకులాట లేదు. తక్కువ సమయంలో సరసమైన ధరలతో క్వాలిటీ ప్రింటింగ్ ప్రచార సామాగ్రి పొందండి. మీ విజయాన్ని సుస్థిరం చేసుకోండి.

వివరములకు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్

1-1-60/2, ఎం.బి.భవన్, ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-20.

ఫోన్: 27660502, 27616284, 27605446. ఫ్యాక్స్: 27639921. సెల్: 98485 32372, 98481 23545